https://epaper.kalamnigha.in

# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM.

హైదరాబాద్ : ఆదివారం 24 మార్చి 2024 | తెలుగు దినపత్రిక | సంపుటి: 13, సంచిక : 354, పేజీలు : 8, వెల :4/-

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam




## భద్రతా బలగాల కూబింగ్

### ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి



**బీజాపూర్ మార్చి 23(నిఘా న్యూస్)** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించగా పొరుగున ఉన్న సుక్మా జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారని పోలీసు అధికారి శనివారం తెలిపారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో శనివారం ఉదయం వివిధ భద్రతా బలగాలకు మిగతా 2లో..

# కవిత అరెస్ట్‌పై...

# కెసిఆర్ మౌనం

### కవితకు మద్యం కుంభకోణంతో సంబంధం లేదని చెప్పగలరా : కిషన్ రెడ్డి

### మేడిగడ్డ అవినీతిపై బిఆర్ఎస్‌తో రేవంత్ లాలూచీ

**కవిత అరెస్ట్‌కు తెలంగాణతో సంబంధం ఏమిటి**

**కేజ్రీవాల్ అరెస్ట్ చీకటి రోజు ఎలా అవుతుంది**

- ఢిల్లీ అవినీతి ఊడలు తెలంగాణ దాకా పాకాయి
- అరెస్ట్‌లతో బిజెపికి ఏం సంబంధమో చెప్పాలి
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- తెలంగాణలో లిక్కర్ అమ్మకాలపై రాహుల్ గాంధీ టాక్స్
- ఎదరించిన తల్లీ కూతుళ్లకు అభినందన
- బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 23(నిఘా న్యూస్)** తప్పు చేసిన వారిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. శనివారం నాంపల్లి లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు పలుమార్లు నోటీసులు ఇచ్చినా. సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారన్నారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో సాక్ష్యాలు ఉన్నాయి. ఈ కేసులో తమ కుటుంబానికి, దిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. మద్యం పాలసీలో దిల్లీలోని ఆప్ ప్రభుత్వం అవకతవకలు చేసింది. దిల్లీలో తీగ లాగితే తెలంగాణలో దొరికింది. కేజ్రీవాల్, కవిత అరెస్టును దేశమంతా సమర్థిస్తోంది. ఈ కేసుకు సంబంధించి కేసీఆర్‌తో చర్చకు మేం సిద్ధం. అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తా. కేజ్రీవాల్ తప్పు లేదని కేసీఆర్ నిరూపించగలరా అని నిలదీసారు. కవిత అరెస్టుకు తెలంగాణ రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. కేజ్రీవాల్ అరెస్టును ఖండించిన కేసీఆర్ కవిత అరెస్టుపై ఎందుకు స్పందించలేదన్నారు. కవిత అరెస్టు విషయంలో కేసీఆర్ మౌనానికి కారణమేంటో ప్రజలకు చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపై దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలన్నారు. తెలంగాణలోని 17పార్లమెంట్ స్థానాల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని మిగతా 2లో..



## మాస్కోలో ఉగ్రదాడి...

# 150 మంది మృతి


- మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీసేనా...?
- కాన్సర్ట్ హాలులో ఐదుగురు ముష్కరుల కాల్పులు
- ఆర్మీ యూనిఫాంలో ప్రవేశించిన ముష్కరులు
- 100 మందికి పైగా గాయాలు
- ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిరచిన పుతిన్
- నేడు జాతీయ సంతాప దినంగా ప్రకటన

**మాస్కో మార్చి 23(నిఘా న్యూస్)** రష్యా రాజధాని మాస్కోలోని రాక్ కాన్సర్ట్ మాల్‌లో ఉగ్రదాడి జరిగింది. నిన్న కొందరు ముష్కరులు ఈ మాల్‌లో కాల్పులు జరిపారు. ఇందులో 140 మందికి పైగా మరణించారు. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. రష్యా ప్రభుత్వం దీనిని ఉగ్రవాద దాడిగా పేర్కొంది. రష్యా మానవ హక్కుల కమిషన్‌తో పాటు పలు దేశాలు కూడా ఈ దాడిని ఖండిరచాయి. అయితే ఇలాంటి దాడితో రష్యా వణికిపోవడం ఇదే తొలిసారి కాదు. రష్యాలోని మాస్కో గత 25 ఏళ్లలో ఇలాంటి అనేక దాడులను ఎదుర్కొంది. ఇందులో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన వారు ఆర్మీ యూనిఫాంలో వచ్చారు. దాడి చేసిన వ్యక్తులు క్రోకస్ సిటీ హాల్‌పై కూడా గ్రెనేడ్ విసిరారు. దీంతో మాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. వందలాది మంది ఇప్పటికీ మాల్‌లో చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్ పనులు ప్రారంభమయ్యాయి. రష్యన్ రెస్క్యూ సర్వీస్ క్రోకస్ సిటీ హాల్ కచేరీ వేదిక బేస్మెంట్ నుండి సుమారు 100 మందిని ఖాళీ చేయించింది.కచేరీ హాలులో రెండో పేలుడు కూడా సంభవించినందున ఈ దాడిలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఉగ్రదాడి తర్వాత రష్యా ఫెడరల్ సెక్యూరిటీ మిగతా 2లో..

## విచారణకు సహకరించని కవిత

**రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి**

**కవితకు మరో మూడు రోజుల కస్టడీ పొడిగింపు**



**న్యూఢిల్లీ మార్చి 23(నిఘా న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు మిగతా 2లో..

## ఏజెన్సీ హక్కుల పరిరక్షణ సిపిఎం తోనే సాధ్యం

### గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు



**చింతూరు మార్చి 23(నిఘా న్యూస్) :** కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చాక ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల హక్కులపై దాడి పెరిగిందని ఏజెన్సీలో హక్కుల పరిరక్షణకు సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించారు.శనివారం చింతూరు మండల కమిటీ మిగతా 2లో..

## నాపై రాజకీయ కుట్ర

### న్యాయ పోరాటం చేస్తా : కవిత



**న్యూఢిల్లీ మార్చి 23 (నిఘా న్యూస్)**ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈడీ విచారణపై ఎమ్మెల్సీ కవిత అసహనం వ్యక్తం చేశారు. ఏడాది నుంచి అడిగిన వివరాలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని చెప్పారు. ఇది రాజకీయ కేసు అని, తప్పుడు కేసని, ఉద్దేశపూర్వకంగా పెట్టిన కేసన్నారు. తన అరెస్టు పూర్తిగా చట్ట విరుద్ధమని తెలిపారు. కోర్టులో న్యాయపోరాటం చేస్తామన్నారు. కస్టడీ ముగియడంతో ఎమ్మెల్సీ కవితను మిగతా 2లో..

## ఆసియాలోనే... అతిపెద్ద డ్రగ్ డీల్

### అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారు

### పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు



**అమరావతి మార్చి 23(నిఘా న్యూస్)** ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ. ఇప్పుడు యువతకు మత్తు సరఫరా చేసే డ్రగ్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ ఏది కావాలన్నా దొరికే ఉడ్తా ఆంధ్రప్రదేశ్‌గా మారిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్నాయని వివరించారు. గత 10 ఏళ్లలో రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు కేరాఫ్ గా మార్చేశారని షర్మిల విరుచుకుపడ్డారు. డ్రగ్స్ రవాణా, వాడకంలో నంబర్ వన్ అనే ముద్ర పడిరదన్నారు. '25 వేల కేజీల మాదక ద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ తీరం చేరాయి. తమ తప్పు లేదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్రాల నిఘా వ్యవస్థ సాయం లేకుండా వేల కోట్ల డ్రగ్స్ తీరానికి ఎలా చేరుతాయి? డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది మిగతా 2లో..

## ఓట్లు చీల కూడదనే...

# పవన్ త్యాగం చేశారు

- రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు
- ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి
- రాష్ట్రాన్ని డ్రగ్‌కు అడ్డాగా మార్చారు
- ఐదేళ్లలో గంజాయి వనంగా మారిన ఎపి
- టిడిపి వర్క్ షాప్‌లో శ్రేణులకు చంద్రబాబు పిలుపు



**విజయవాడ మార్చి 23(నిఘా న్యూస్)** విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోమారు ఆరోపించారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని,దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే ఆ కేసులో ఇప్పటి రవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో... ఉన్నతాధికారుల ఇళ్లలో సోదాలు

### ఆరు రోజులుగా మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును విచారిస్తున్న పోలీసులు



**హైదరాబాద్ మార్చి 23(నిఘా న్యూస్)** తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఆరు రోజులుగా మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును విచారిస్తున్న పోలీసులు కీలక అంశాలు రాబట్టారని తెలుస్తోంది. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఉన్నతాధికారుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. అప్పటి ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, అడిషనల్ చీఫ్ భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్, డీఎస్పీ తిరుపతి పేర్లు ప్రణీత్‌రావు చెప్పినట్టు తెలుస్తోంది. ఆయన చెప్పిన మిగతా 2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో... ఉన్నతాధికారుల ఇళ్లలో సోదాలు

మొదటిపేజీ తరువాయి..
సమాచారంతో ఈ నలుగురి ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేశారు. రాత్రి నుంచి ఈ సోదాలు జరిగాయి. వారి వద్ద నుంచి ల్యాప్‌టాప్‌లు, ఐ ప్యాడ్‌లు, ఇతర డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం అందుతోంది. ప్రస్తుతం ప్రభాకర్‌రావు, రాధాకిషన్ పరారీలో ఉన్నట్టు పోలీసులు చెప్పుకుంటున్నారు. వాళ్లిద్దరు వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళ్లాలని సన్నిహితులు అంటున్నారు. మొత్తానికి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణలో మాత్రం పెను సంచలనంగా మారుతున్నట్టే కనిపిస్తోంది. మరోవైపు ఆరు రోజులుగా ప్రణీత్‌రావును విచారించిన పంజాగుట్ట పోలీసులు ఇవాళ ఏడో రోజు కూడా ప్రశ్నించనున్నారు. సాయంత్రానికి ఉస్మానియా ఆసుపత్రిలో పరీక్షలు చేసిన తర్వాత న్యాయమూర్తి ముందు ఉంచుతారు. అనంతరం మరోసారి కస్టడీకి కోరడమో, రిమాండ్‌కు పంపించడమో జరగనుంది.

# భద్రతా బలగాల కూబింగ్

మొదటిపేజీ తరువాయి..
చెందిన సిబ్బంది నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉండగా కాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టుల కంచుకోటగా భావించే బీజాపూర్, దంతేవాడ, సుక్మా జిల్లాల ట్రై జంక్షన్‌లో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడిరచారు. రాష్ట్రంలోని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , 'బస్తర్ ఫైటర్స్', సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, దాని ఎలైట్ యూనిట్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్) మరియు మూడు జిల్లాల నుంచి ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కి చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాజధాని రాయ్‌పూర్‌కు 450 కిలోమీటర్ల దూరంలోని పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టినప్పుడు నక్సలైట్లు కాల్పులు జరిపారని, దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని ఆయన చెప్పారు. కాల్పుల అనంతరం, ఇద్దరు నక్సలైట్ల మృతదేహాలతో పాటు ఆయుధాలు కూడా అక్కడి నుంచి స్వాధీనం చేసుకున్నామని అధికారి తెలిపారు. ఇద్దరు మావోయిస్టులు ఎవరనేది ఇంకా నిర్ధారణ కాలేదని, ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఐజీ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి అదే ఆపరేషన్‌లో భాగంగా దంతెవాడ-సుక్మా సరిహద్దులో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) పేలడంతో బస్తర్ ఫైటర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారని ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. సుక్మా జిల్లాలోని జాగర్‌గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొడితుమ్నార్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో అంతర్ జిల్లా సరిహద్దులో ఉన్న అటవీ ప్రాంతాన్ని చుట్టు ముట్టినప్పుడు పేలుడు సంభవించిందని ఆయన చెప్పారు. గాయపడిన జవాన్లను బస్తర్ ఫైటర్స్-దంతెవాడకు చెందిన కానిస్టేబుళ్లు వికాస్ కుమార్ కర్మ, రాకేష్ కుమార్ మార్కంగా గుర్తించారు. తదుపరి చికిత్స కోసం రాయ్‌పూర్‌కు విమానంలో తరలించే ముందు ఇద్దరినీ స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. గాయపడిన జవాన్లు ప్రాణాపాయం నుంచి బయట పడ్డారని తెలిపారు.

# ఆసియాలోనే... అతిపెద్ద డ్రగ్ డీల్

మొదటిపేజీ తరువాయి..
సాధ్యమయ్యే పనేనా, మీ అండ దండలతో డ్రగ్స్ రవాణాలో ఏపీ సేఫ్ హెవెన్‌గా మారింది. తెర వెనుక ఎవరున్నా నిజాలు నిగ్గు తేల్చాలని సీబీఐని కోరాం. ఆసియాలో అతి పెద్ద డ్రగ్ డీల్ మాఫియా వెనుక ఎవరున్నారో తేల్చాలి. పారదర్శక విచారణ కోసం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలి అని' కేంద్ర ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# ఏజెన్సీ హక్కుల పరిరక్షణ సిపిఎం తోనే సాధ్యం

మొదటిపేజీ తరువాయి..
ఆధ్వర్యంలో ఎర్రంపేట, కల్లేరు, మధుగురు, తుమ్మల, పిడుగురాళ్లపల్లి తులసిపాక, గూడూరు గ్రామ శాఖ పరిధిలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిపిఎం చింతూరు మండల కమిటీ నాయకులు కార్యదర్శి సీసం సురేష్, నాయకులు పల్లపు వెంకట్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు గిరిజనేతర పేదలు అభివృద్ధి హక్కులు పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ అభ్యర్థులను బలపరచాలని వారి గెలుపు కోసం ప్రతి శాఖ సభ్యుడు సానుభూతి పరుడు కృషి చేయాలని ఏజెన్సీ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉన్నాయి అంటే అది సిపిఎం ప్రజాప్రతినిధులు చేసిన కృషి అని పేర్కొన్నారు. ఆదివాసులు చట్టాలు పరిరక్షణ జరగాలంటే సిపిఎం ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో ఖచ్చితంగా ఉండాలని అన్నారు. చింతూరు డివిజన్ వ్యాప్తంగా విద్య వైద్యం రవాణా సౌకర్యాలు విద్యుత్ సౌకర్యాలు ప్రతి గ్రామానికి గిరిజన ప్రజానీకానికి అందుబాటులోకి వచ్చాయి అంటే సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధుల ఖుషి అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను బలపరిచి గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, రేఖ రాజ్ కుమార్, ముట్టం రాజయ్య, కారం సుబ్బారావు, కలముల మల్లేష్ సోడా రాములమ్మ, సోడే కమలమ్మ, సాయం భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు చీల కూడదనే... పవన్ త్యాగం చేశారు

మొదటిపేజీ తరువాయి..
తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలో జరిగిన టీడీపీ వర్కషాప్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదని. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి ముందుకెళ్తున్నామన్నారు. వైసీపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలిపించాలని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజకీయ పార్టీ ప్రయోజనం కోసమో గెలిచే అభ్యర్థుల ప్రయోజనాల కోసం తాను ఆలోచించడం లేదని రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చాలా కసరత్తు తర్వాత అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలో ఎప్పటినుంచో ఉంటున్న కొందరికి టికెట్లు ఇవ్వలేక పోయామని, వైసీపీని బలంగా ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చారని మన లక్ష్యం కూడా అదేనని చంద్రబాబు తెలిపారు. పొత్తులపై అసత్యాలు ప్రచారం చేస్తూ వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా కూటమి అభ్యర్థులనే రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని కోరారు. తాను 160 నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని, 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోందని చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము పొత్తు పెట్టుకున్నామని అదే అభిప్రాయంతో జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. పొత్తులో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేక పోయామని సీట్లు రానివారు కష్టపడ లేదని కాదు.రాష్ట్రం కోసం త్యాగం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు.



# మాస్కోలో ఉగ్రదాడి... 150 మంది మృతి

మొదటిపేజీ తరువాయి
సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) రంగంలోకి దిగింది. ఈ దాడికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. రష్యా అంబుడ్స్‌మెన్ టాట్యానా మోస్కల్కోవా ఈ ఘటనను ఉగ్రవాద దాడిగా అభివర్ణించారు. ఆర్మీ యూనిఫాంలో పలువురు ముష్కరులు మాస్కోలోని పెద్ద కచేరీ హాలులోకి ప్రవేశించి, గుంపుపైకి విచక్షణా రహితంగా కాల్పులు ప్రారంభించారని రష్యా మీడియా నివేదికలు పేర్కొన్నాయి. దాడి చేసినవారు పేలుడు పదార్థాలను కూడా ఉపయోగించారు. దీనివల్ల క్రోకస్ సిటీ హాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మాస్కోపై దాడికి సంబంధించి రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి ఒక ప్రకటన వచ్చింది. ఈ దాడిని విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండిరచింది. ఈ దాడికి సంబంధించి ప్రపంచం నలుమూలల నుంచి ప్రకటనలు వస్తున్నాయని చెప్పారు. ఈ ఉగ్రదాడిని అందరూ ఖండిరచారు. ప్రస్తుతం రష్యా అధికారుల ప్రాధాన్యత ప్రజల ప్రాణాలను కాపాడడమే.ఈ దాడికి ఇంతవరకు ఎవరూ బాధ్యత వహించలేదు. రష్యా ఉన్నత స్థాయి వర్గాల సమాచారం ప్రకారం, రష్యా భద్రతా సంస్థలు ఈ దాడిని ఉగ్రవాద దాడిగా పరిగణిస్తున్నాయి. రష్యా భద్రతా సంస్థలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. సీఐఏ ఉగ్రవాదులకు సహాయం చేస్తోందని ఏజెన్సీలు ఆరోపిస్తున్నాయి. ఈ దాడిలో ఉక్రెయిన్ ప్రమేయం ఉన్నట్లు ఎటువంటి సూచన లేదని అమెరికా పేర్కొంది.షాపింగ్ సెంటర్ క్రోకస్ సిటీలో ఈరోజు ఘోర విషాదం చోటుచేసుకుందని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. బాధితులకు ప్రియమైన వారి కోసం నేను చింతిస్తున్నాను. క్షతగాత్రులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామన్నారు. పోలీసులు, ఇతర అత్యవసర సేవలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. మాస్కోలోని ఓ షాపింగ్ మాల్‌పై జరిగిన ఉగ్రదాడి నుంచి అమెరికా తప్పుకుంది. అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికపై వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీని ప్రశ్నించగా ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. మాస్కోపై 48 గంటల్లో పెద్ద దాడి జరగబోతోందని దాదాపు 15 రోజుల క్రితం అమెరికా రష్యాను హెచ్చరించింది. కానీ ఆ సమయంలో దాడి జరగలేదు, కానీ 15 రోజుల



తరువాత మాస్కోలో జరిగిన ఈ దాడిని అమెరికా యొక్క ఆ ప్రకటనకు లింక్ చేసి ప్రజలు గుర్తుంచుకుంటున్నారు. ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇది హింసాత్మక కాల్పుల ఘటన అని జాన్ కిర్బీ అన్నారు. దాని గురించి పెద్దగా సమాచారం లేదు. మరింత సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. కానీ దాడికి సంబంధించిన చిత్రాలు చాలా భయానకంగా.. చూడటం కష్టంగా ఉన్నాయి. ఈ దాడిలో బాధితులకు మా సానుభూతి ప్రకటిస్తున్నామన్నారు. మాస్కోలోని అమెరికన్లందరికీ భారీ సమావేశాలు, కాన్సర్ట్ లు, షాపింగ్ మాల్‌లను నివారించాలని మా ఎంబసీ నోటీసు జారీ చేసిందని వైట్ హౌస్ ప్రతినిధి తెలిపారు. ఉన్న చోటే బయటకు రాకుండా ఉండాలని సూచించారు. మాస్కోపై 48 గంటల్లో పెద్ద దాడి జరగబోతోందని దాదాపు 15 రోజుల క్రితం అమెరికా రష్యాను హెచ్చరించింది. కానీ ఆ సమయంలో దాడి జరగలేదు, కానీ 15 రోజుల తరువాత మాస్కోలో జరిగిన ఈ దాడిని అమెరికా ఆ ప్రకటనకు లింక్ చేసి ప్రజలు గుర్తుంచుకుంటున్నారు.మాస్కోను టార్గెట్ చేసేందుకు కొన్ని తీవ్రవాద సంస్థలు సిద్ధమవుతున్నాయని అమెరికా పేర్కొంది. అమెరికన్ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్ ప్రకారం.. మాస్కోలో రద్దీగా ఉండే ప్రదేశాలు, పెద్ద కాన్సర్ట్ లపై దాడులు జరగవచ్చు. ఆ సమయంలో రష్యాలో ఉన్న తమ పౌరులు జాగ్రత్తగా ఉండాలని, రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లవద్దని అమెరికా సూచించింది. రష్యాలో జరగనున్న అధ్యక్ష ఎన్నికలకు వారం రోజుల ముందు అమెరికా ఈ హెచ్చరిక చేసింది. ఈ దాడిలో 60 మందికి పైగా మరణించారని, 140 మందికి పైగా గాయపడ్డారు. దాదాపు 100 మందిని హాలు నుంచి బయటకు తీసుకొచ్చారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆర్మీ దుస్తులు ధరించిన ఐదుగురు ముష్కరులు హాలులో కాల్పులు జరిపారు. దాడి చేసినవారు గ్రెనేడ్‌ను కూడా విసిరారు. దీని వల్ల క్రోకస్ సిటీ హాల్ షాపింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ దాడికి ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహించలేదు. కాగా శుక్రవారం రష్యాలో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి అనేక సిద్ధాంతాలు వెలువడ్డాయి. ఇందులో మొదటి సిద్ధాంతం ఏమిటంటే అమెరికా, నాటో రష్యాపై ఈ దాడి చేశాయి. తద్వారా రష్యా కోపం తెచ్చుకుంటుంది. దీంతో మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమవుతుంది. దాడి తరువాత మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించడానికి ఇది మొదటి మెట్టు కావచ్చని స్పష్టంగా సూచిస్తోంది. దీని కారణంగా రష్యా ఆగ్రహం చెందుతుంది. ఆలోచన లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటుందనేది దాని అభిప్రాయం కావొచ్చు. ఈ దాడికి సంబంధించిన రెండవ సిద్ధాంతం ప్రకారం, రష్యా యుద్ధంలో ముందుకు సాగడానికి పెద్ద కారణం లభించేలా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ దాడికి పాల్పడ్డారని చెబుతున్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ మళ్లీ రష్యాకు నాయకత్వం వహించారు. మాస్కో సమీపంలోని కాన్సర్ట్ హాల్‌పై ఉగ్రవాదుల దాడిలో మూడవ సిద్ధాంతం ఉద్భవించింది. ఈ దాడిలో అమెరికన్ డీప్ స్టేట్ హస్తం ఉండవచ్చు. తద్వారా రష్యా, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమవుతుంది. తద్వారా ఆయుధాలు విక్రయించే కంపెనీలు లాభాలు పొందుతాయి. ఈ సిద్ధాంతం ప్రకారం, అమెరికా డీప్ స్టేట్ గణనీయంగా ప్రయోజనం పొందవచ్చు.

మాస్కోలో జరిగిన ఈ దాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండిరచారు. ఈ దాడిని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండిరచగా, గల్ఫ్ దేశాల సెక్రటరీ జనరల్ కూడా దాడి బాధితులకు సంతాపం తెలిపారు. ఈ ఉగ్రదాడిపై ఇటలీ ప్రధాని కూడా తీవ్రంగా స్పందించారు. మాస్కోలో అమాయక పౌరుల ఊచకోత సంఘటన ఆమోద యోగ్యం కాదని మెలోని అన్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ దాడిని తీవ్రంగా ఖండిరచారు. మాస్కోలో జరిగిన ఉగ్రదాడిని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా ఖండిరచారు. కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడిలో 150 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనను ఆయన అనాగరిక ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. మృతులకు సంతాపంగా ఆదివారం దేశమంతా జాతీయ సంతాప దినంగా పాటించాల్సిందిగా ప్రజలకు పుతిన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో పాల్గొన్న వారందరికీ శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉంటే ఈ దాడికి తామే బాధ్యులమని ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించింది. ఇక పుతిన్ తన ప్రసంగంలో ప్రాణాలను కాపాడటానికి అవిశ్రాంతంగా పనిచేసిన అంబులెన్స్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ముష్కరుల దాడిలో 150 మంది చనిపోయినట్లుగా రష్యా ప్రకటించింది. ఇక ఈ దాడిలో పాల్గొన్న మొత్తం 11 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వీరిలో నలుగురు దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు వెల్లడిరచారు. బ్రయాన్స్క్ ప్రాంతంలో కారు ఛేజ్ చేసి వారిని పట్టుకున్నట్లు సమాచారం.

# విచారణకు సహకరించని కవిత

మొదటిపేజీ తరువాయి..
తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరపు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరపు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కొంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కొం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢల్లీలిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాదు లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడిరచారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్ట్‌లు అందించలేదని తెలిపారు. 15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటు నియంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికిని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు. కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని, 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని, ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజ్రీవాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది.కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లి కోర్టులో ప్రవేశపెట్టారు. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత, కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు వచ్చారు.

## నాపై రాజకీయ కుట్ర

మొదటిపేజీ తరువాయి..
ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఇప్పటికే బెయిల్ పిటిషన్ దాఖలు చేశామని కవిత తరపు నాయ్యవాది కోర్టుకు తెలిపారు. కస్టడీ పూర్తయిన రోజే బెయిల్ పిటిషన్‌పై విచారణ జరపాలని కోరారు. బెయిల్ పిటిషన్‌పై ఈడీకి నోటీసులు ఇవ్వాలన్నారు. కవిత పిల్లలు మైనర్లని, వారిని కలిసేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. కాగా, మరో ఐదు రోజులపాటు కస్టడీ పొడిగించాలని ఈడీ తరపు లాయర్లు న్యాయస్థానాన్ని కోరారు. కేసులో ఉన్న మరికొన్ని అంశాలపై విచారణ జరపాలని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. నలుగురి స్టేట్‌మెంట్లతోపాటు కిక్ బ్యాగ్స్ గురించి కవితను అడిగామని చెప్పారు. లిక్కర్ స్కామ్‌లో కోట్ల రూపాయలు చేతులుమారయన్నారు. డాక్టర్ల సూచనతో కవితకు మందులు, డైట్ ఇస్తున్నామని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు విన్న జడ్జి తీర్పును రిజర్వులో ఉంచారు.

# కవిత అరెస్ట్‌పై... కెసిఆర్ మౌనం

మొదటిపేజీ తరువాయి..
కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢల్లీలిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మాజీ సీఎం కేసీఆర్‌కు ఓ సూటి ప్రశ్న సంధించారు. ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండిరచిన కేసీఆర్. కూతురు కవిత అరెస్ట్‌పై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. కవిత అరెస్ట్ విషయంలో కేసీఆర్ మౌనానికి గల కారణమేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢల్లీ లిక్కర్ పాలసీ మార్పులో కవిత ప్రమేయం ఉందని ఈడీ చెప్తోందని, అందుకే ఆమెను అరెస్ట్ చేయడం జరిగిందని చెప్పారు. కవిత అరెస్ట్‌తో బీజేపీకి గానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. లిక్కర్ పాలసీని మార్చినందుకు ఆప్ ఆద్మీ పార్టీకి నిధులు సమకూరాయని చెప్పిన కిషన్ రెడ్డి. కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ అవాస్తవాలను ఖండిరచారు. అవినీతి చేసిన ముఖ్యమంత్రిని అరెస్ట్ చేస్తే.. బ్లాక్ డే ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇందుకు కేసీఆర్ సమాధానం చెప్పాలని అడిగారు. కుటుంబ రాజకీయాలు, వారసులు ప్రజాప్రతినిధులు అవటం కూడా బ్లాక్ డేనేనా అని ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకున్నట్లు కేసీఆర్ కుటుంబం ఢల్లీలో కూడా దోచుకుందని సంచలన ఆరోపణలు గుప్పించారు. కవిత అరెస్ట్‌తో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని.. ఆమె అరెస్ట్‌తో తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పు రాదని తేల్చి చెప్పారు. తెలంగాణలో లిక్కర్ అమ్మకాలపై రాహుల్ గాంధీ టాక్స్ వేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో తీగ లాగితే ఢల్లీలో డొంక కదులుతోందని.. తెలంగాణ లిక్కర్ పాలసీలనే ఢల్లీ ప్రభుత్వం అనుసరించిందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు.





ప్రస్తుతం తన దృష్టి ప్రచారంపైనే ఉందని, అభ్యర్థి ఎవరైనా తనకు భయం లేదని అన్నారు. సికింద్రాబాద్ సహా అన్ని లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని నమ్మకం వెలిబుచ్చారు. బీఆర్ఎస్ అవసరం తెలంగాణకు లేదని. తమకు కాంగ్రెస్ పార్టీతోనే పోటీ అని పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మే 13వ తేదీన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓటింగ్ సమయంలో హైదరాబాద్ నగరంలో ఏ ఎన్నిక వచ్చిన 40శాతం మించి పోలింగ్ జరగడం లేదని చెప్పారు. ఈ సారి ఎంపీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం పెరగాలని కోరారు. సౌకర్యాలు లేవని ప్రతీ ఒక్కరూ విమర్శిస్తారని.. కానీ ఓటు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. విమర్శించడానికి ఎంత హక్కు ఉందో ఓటు వేసే బాధ్యత కూడా అంతే ఉందని గుర్తించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కుటుంబ సభ్యులతో చర్చించి అభివృద్ధి చేసే నేతలకు ఓటువేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్తాన్ వాళ్లకు ఆడిరదే ఆట, పాడిరదే పాటగా మారిందని విమర్శించారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా పాకిస్తాన్‌కి సంబంధించిన ఐఎస్ఐ ఉగ్రవాదులు దేశంలో చొరబడకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపి ఆ దేశంలో చిక్కుకున్న 25 వేల మంది భారతీయులను స్వదేశానికి మోదీ తీసుకొచ్చారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎలా ఉంది. మోదీ హయాంలో దేశం ఎలా ఉందో తేడా చూసి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇదిలావుంటే బేగంపేటలోని ఓ ఇంట్లో చోరీకి వచ్చిన దుండగులను చాకచక్యంగా తరిమేసిన ఘటన సమాజానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జైన్ కాలనీలో దోపిడికీ ప్రయత్నించిన దొంగలతో తెగువ చూపి పోరాడిన తల్లికూతుళ్లని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. ఈ ఘటనలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన అమిత, భవి లకు కేంద్ర ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. తుపాకీతో బెదిరించి దోపిడీకి యత్నించిన దొంగలను అడ్డుకొని వారిని ప్రతిఘటించి పోరాడిన తల్లి కూతుర్లు మహిళలకు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రతి మహిళ విపత్కర సమయాలలో ఆత్మ రక్షణ నిమిత్తం ఎదుర్కొనేందుకు యుద్ధ కళలను నేర్చుకోవాలని సూచించారు. నారి శక్తి అంటే ఏంటో తల్లి కూతుర్లు నిరూపించారని ఆయన వారిని పొగిడారు. విద్యాసంస్థలలో చిన్ననాటి నుండి విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.



టీఎన్జీఓస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.ఎస్ ఎం హుస్సేని ఆధ్వర్యంలో మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు ఆహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కే.ఆర్.రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, బుల్లిగిద్ద శంకర్, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్, హబీబ్ చావుస్ మొహమ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు.

-మెహదీపట్నం, మార్చ్ 23 (నిఘా న్యూస్):

## మల్లాపూర్ లో బిఆర్ఎస్ ఇఫ్తార్ విందు



**నాచారం, మార్చి 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు బద్రుద్దీన్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ డివిజన్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహ్మామద్ అలీ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి ప్రత్యేకంగా రంజాన్ పర్వదినం నిలుస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్ సాయి జెన్ శేఖర్ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## నాదెండ్లను కలిసిన జనసేన నేతలు



**చంద్రగిరి, మార్చ్ 23 (నిఘా న్యూస్):** జనసేన నియోజకవర్గ పిఓసి గత కొన్ని రోజులుగా తన ఇష్టానుసారంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వేసిన కమిటీలను మారుస్తూ చంద్రగిరి జనసేన పార్టీ క్యాడర్ లో సృష్టిస్తున్న అలజడులను గురించి చంద్రగిరి నియోజకవర్గ ముఖ్య నాయకులు పిఏసి చైర్మన్, నాదెండ్ల మనోహర్ ని కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై నాదెండ్ల మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ పార్టీకి నిజాయితీగా కష్టపడే వ్యక్తులకు పార్టీకి ఎప్పుడు అండగా ఉంటుందని, ఇలాంటి వారిపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని,పవన్ కళ్యాణ్ వేసిన కమిటీలను మార్చే అర్హత ఏ పిఓసి కు లేదని,నియోజకవర్గంలో పొత్తు ధర్మం పాటిస్తూ ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం.నాసీర్,కలప రవి,ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బీగాల అరుణ,తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్, చంద్రగిరి మండల అధ్యక్షులు బొమ్మల కిషోర్,తిరుపతి అర్బన్ మండల అధ్యక్షులు బాలచంద్ర,చిన్నగొట్టిగళ్ళు మండల అధ్యక్షులు జస్వంత్ దూది,ఎర్రవారిపాళ్యం మండల అధ్యక్షులు ముండ్లపాటి మురళి, తిరుపతి రూరల్ మండల ఉపాధ్యక్షులు రాంబాబు, రామచంద్రపురం మండల ఉపాధ్యక్షులు సంగీతం కిరణ్ కుమార్, జనసేన జడ్పీటీసీ అభ్యర్థి హరి,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సర్వం సిద్ధం



**ఎటపాక, మార్చ్ 23 (నిఘా న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహో త్సవముకు మండల పరిధిలోని వెంకటరెడ్డి పేట వెంకటేశ్వరుని ఆలయం ముస్తాబై యింది. ఈ నెల 25న అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా బాజా భజంత్రీలు,నడుమ భక్తజన సందోహం మధ్య ఈ కళ్యాణం జరిపేందుకు అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ పూర్తి చేసింది. ఈ కళ్యాణానికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే సరిహద్దు ప్రాంతాలకు దగ్గరగా ఉండడంతో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుందనీ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. సోమవారం స్వామివారి కళ్యాణం అనంతరం తదుపరి కార్యక్రమాలు 26వ తారీకు వరకు జరగనున్నాయి.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



**భీమిలి, మార్చి 23 (నిఘా న్యూస్):** భీమిలి మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం మార్చి 24 ప్రతి సంవత్సరం జరపబడును దీనికి కారణమైన మైక్రో బాక్టీరియం క్రిమి కనిపెట్టడంలో ముఖ్య కారకులైన రాబర్ట్ కోచ్ 1882వ సంవత్సరంలో కనిపెట్టారు.

# హ్యూమన్ రైట్స్ కార్యవర్గ సభ్యుల నియామకం

**షాద్ నగర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గన్నోజు మహేష్, గద్వాల ఎం.లక్ష్మీనారాయణ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ మెహతాబ్ రాయ్ నుండి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కా డానియల్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కా డానియల్ మాట్లాడుతూ మానవ హక్కులు మనందరి బాధ్యతఅని, మానవ హక్కులను మనం పరిరక్షించుకుందాం అని,మన భావితరాలకు ఆ ఫలాలను అందిద్దాంఅని, నేటి సమాజంలో మానవ హక్కుల గురించి అవగాహన లేని వారందరినీ చైతన్య పరచాల్సిన అవసరం మనపై ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ మానవ హక్కులను మనం తెలుసు కోవాలని, సామాజిక న్యాయం వైపు దృష్టి సారించి, సమాజంలో జరుగుతున్న మోసాలను, అసమానతలను, వివక్షలను అరికట్టే విధంగా జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన సభ్యులు, గన్నోజు సంతోష్ లక్ష్మీనారాయణ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణు



మాధవ్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులలోనైనా మనం, మనకు సంక్రమించే హక్కుల పట్ల సమగ్ర అవగాహనకు వచ్చి మనమంతా సమైక్యంగా హక్కుల సాధనకు ఉద్యమించకపోతే మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడే వారంతా అదే వారి హక్కుగా భావించి మనల్ని జీవితకాలం బానిసలుగా చేసుకునే ప్రమాదం అతి దగ్గరలోనే ఉందన్నారు. అందుకే మనం ముందుగా మనకు సంక్రమించే సార్వజనిక మానవహక్కులు ఏంటో తెలుసుకొని, వాటి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రటరీ జితేందర్ సింగ్ రానా, వైస్ చైర్మన్ యాదవ రెడ్డి, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# భజనతో భగవన్నామ స్మరణ

**తితిదే జిల్లా కార్యనిర్వాహకులు డా.మల్లు వేంకటరెడ్డి**

**గిద్దలూరు, మార్చ్ 23 (నిఘా న్యూస్):** భజన భగవన్నామము నాలుక మీద నర్తింప చేస్తుందని, భగవంతుని మీద దృష్టిని కేంద్రీకరించి, శాశ్వతమైన ఆనందానుభూతిని కలిగిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. సంజామల మండలం, గిద్దలూరు గ్రామంలోని శివాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భజన విశిష్టతను గురించి వివరించారు. కర్నూలుకు చెందిన స్వాత్మానంద స్వామిచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే రోజూ భజనలు, ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెలుగు శేషమ్మ, ఉప సర్పంచ్ బత్తుల సులోచనమ్మ, అర్చకులు జంగం మహేశ్వరయ్య, కె.రామిరెడ్డి, టి.అన్నయ్య, జి.సుబ్బయ్య, జి.చెన్నారెడ్డి, కె.శివరామప్రసాద్,



హార్మోనిష్టు సుబ్బారాయుడు, డోలక్ తెలుగు చంద్ర, భజన మండలి సభ్యులు కె.రవికాంత్ రెడ్డి, జి.శివచెన్నారెడ్డి, కె.చంద్రశేఖరరెడ్డి, కె.శ్రీనివాసులు రెడ్డి, ధనలక్ష్మి కె.మాధవి, కె.లలిత,బి.పద్మావతి, కె.సుజాత, జి.రామలక్షుమ్మ, వెంకటేశ్వర రెడ్డితో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**జీలుగుమిల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లాంటి ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా స్వతంత్రాన్ని సాధించుకున్న భారతదేశాన్ని మత రాజ్యాంగ మార్చాలని బిజెపి కుట్ర చేస్తుందని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎన్ వి అప్పారావు విమర్శించారు. భగత్సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానిక భగత్ సింగ్ కాలనీలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభకు కాలనీ సహాయ కార్యదర్శి మక్బూల్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అప్పారావు మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారి అర్పించి నిజమైన ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. నేటి యువతలో చెడు వ్యసనాలు మతం మత్తుకు లోను కావడంవల్ల దేశభక్తి సన్నగిల్లు తుందన్నారు ఫలితంగా ఈ దేశంలో సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ వ్యవస్థ విశ్వం కాలేజ్ వెదజల్లు తుందన్నారు ఫలితంగా రోజురోజుకీ దేశంలో పేదరికం అసమానతలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదోలను ఆదర్శంగా తీసుకొని



నేటి యువత ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలని మూఢత్వానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు చైతన్యవంతంగా ఆలోచించాలని అప్పుడే మనిషి బ్రతుకు మారుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు పసుపులేటి శ్రీను గిద్ద శ్రీను అక్బర్ సీత షర్మిల కాలనీవాసులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**చంద్రగిరి, మార్చ్ 23 (నిఘా న్యూస్):** ప్రిసైడింగ్ అధికారులు నియోజకవర్గంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని,ఓటర్ తన ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి అవగాహన కల్పించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ అన్నారు. శనివారం పాకాల మండలం పులివర్తివారిపల్లి, కె.వడ్డేపల్లి పంచాయతీల లోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది అని,ప్రభుత్వ కార్యాలయ పరిధిలో, ప్రైవేట్ ఆవరణలో,ప్రైవేట్ స్థలాల్లో డీ ఫేస్మెంట్ ఉండరాదని, ప్రజలు ఏదైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన గుర్తిస్తే వాటిని సి-విజిల్ యాప్ నందు టెక్స్ట్,ఆడియో,ఫోటో అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయొచ్చు అనేది ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి అని,వంద నిమిషాల్లోపు సమస్య పరిష్కారం జరగాలని,తెలిపారు. ఈఆర్ఓ లు వారి నియోజక వర్గ కార్యస్తానంలో సి-విజిల్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటర్ టర్న్ ఔట్ తక్కువ ఉన్న ప్రాంతాల్లో వీడియో వ్యాన్ ద్వారా అవగాహన కల్పించే విధంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను,ప్రతి మూడు రోజులకు ఒకసారి ఈఆర్ఓ లు, తాసిల్దార్,



ఎంపిడిఓ పోలీస్ అధికారులు పర్యటించి ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు భరోసా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాకాల సిఐ రాజగోపాల్,ఎంపీడీఓ నాగేంద్రబాబు తాసిల్దార్ వాణిశ్రీ,డి.టి మోహన్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వంకవారి గూడెం లో భగత్ సింగ్ వర్ధంతి

**జీలుగుమిల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** జీలుగుమిల్లి మండల వంకవారిగూడెం గ్రామంలోని ఉన్న వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాస్య శృంకలాలను, అహింస సత్యాగ్రహాల ద్వారా చంచలేమని, విప్లవ పోరాటాలు, బలిదానాల ద్వారానే బ్రిటిష్ వారిని తరిమి కొట్టి, దేశానికి స్వాతంత్రం తీసుకు రాగలమని, బాల్య దశలోనే ప్రతిన బూని, ఆంగ్లేయులకు సింహంగా నిలిచిన విప్లవ వీరుడు భగత్ సింగ్ బలిదానం నేటి విద్యార్థులు యువతకు స్ఫూర్తిదాయకం కావాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు పిలుపు నిచ్చారు. శనివారం వంకవారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ను స్మరిస్తూ వారి బలిదానాలు దేశ స్వాతంత్ర్యానికి ఊపిరి పోసాయి. వారి త్యాగాలును నిరంతరం



స్మరించుకోవాలి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ఎంఎస్ సుబ్రహ్మణ్యం, కారం రవి, కే గౌరీ శ్రీ, వి కామేశ్వరి, కే.మంజు, ఆర్ దుర్గా రాణి, కెవి.రావు, కే.బాలాంజలి విద్యార్థులు పాల్గొన్నారు.



రంజాన్ మాసాన్ని పురస్కరించుకొన హెచ్ బి కాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీలో శుక్రవారం రాత్రి ఇక్బాల్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సీతారాం రెడ్డి ,అమినోస్ భాయ్ అస్పాక్ భాయ్ పర్వేజ్ భాయ్ జలగం వెంకటేష్ అంజయ్య శ్రవణ్ గౌడ్ శ్రీనివాస్ ముదిరాజ్ భూపాల్ రెడ్డి, ఉదయ్ గోపాల్, బల్ రెడ్డి ప్రభు గౌడ్ జెమిని సంజీవ్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

-మౌలాలి, మార్చి 23 (నిఘా న్యూస్):

## క్షయ వ్యాధిపై అవగాహన



**పెబ్బేరు, మార్చి 23 (నిఘా న్యూస్):** క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని డా.చంద్రశేఖర్ అన్నారు.ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడారు.క్షయ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది రెగ్యులర్గా మందులు తీసుకుని,సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు.రోజురోజుకు క్షయ వ్యాధుల సంఖ్యపెరుగుతోందన్నారు.వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల వ్యాధి తీవ్రత పెరుగుతుందని, ప్రాథమిక దశలోనే చికిత్స పొందితే నయమవుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ స్వరూప రాణి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి,ఫార్మసిస్ట్ కుమారి, వైద్య సిబ్బంది కురుమన్న,ఆశా కార్యకర్తలు చిన్నమ్మ, గోవిందమ్మ, సరళ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుల మానవత్వం



**అడ్డగూడూరు, మార్చి 23 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలానికి చెందిన పయ్యావుల కవిత భర్త వెంకన్న గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు చిన్నతనంలో తమతో పాటు జాజిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించిన తమ స్నేహితురాలు అడ్డగూడూరు వాస్తవ్యురాలు అయినటువంటి కవిత భర్త వెంకన్న అకాల మరణాన్ని తెలుసుకొని వారి ఆర్థిక పరిస్థితిని గమనించి వాళ్ళందరూ కలిసికట్టుగా తమ వంతు సహాయంగా 16 వేల రూపాయలను చిన్ననాటి స్నేహితురాలు అయిన మనిషా ఆధ్వర్యంలో పయ్యావుల కవితకు అందించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నాతోటి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు మా ఆర్థిక పరిస్థితులను గమనించి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల కవిత స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసులు తనిఖీలు



**అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 23 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజక వర్గం అన్నపు రెడ్డిపల్లి మండల పరిధి జాతీయ రహదారి పై అంతర్ జిల్లా ఇంటిగ్రేటెడ్ పోలీస్ సరిహద్దు తనిఖీ కేంద్రం బూరుగు గూడెం సరిహద్దుల్లో పోలీసులు చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండటం వల్ల అక్రమ రవాణాలను గుర్తించడానికి ఈ తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ మద్యం నగదు, రవాణా అయ్యే అవకాశాలు ఉన్నందున పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. బైకులు కార్లు బస్సులు ఆటోలు ఇలా అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి వాహనాలు విడిచి పెడుతున్నారు. హైవే పై పోలీస్ తనిఖీల్లో ఆధారాలు లేకుండా తీసుకు వెళుతున్న నగదు గాని బంగారం గాని ఎలాంటి విలువైన వస్తువులు అయినా సరే సంబంధిత ధ్రువపత్రాలు లేకుండా రవాణా చేయవద్దని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం: పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 23 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్కు విశేషస్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, ఏఎస్ రావు నగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ కు అభినందనలు



**పహాడిషరీఫ్, మార్చి 23 (నిఘా న్యూస్):** తెలంగాణ బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసున రవికుమార్ నేత. మాజీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ మచ్చ వరలక్ష్మి నేత,టిపిసిసి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి సత్యసాయి బాబు నేత,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగ ఉపాధ్యక్షులు కర్నాటి లింగాయ నేత, భువనగిరి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ నేత,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బలే ప్రవీణ్ కుమార్ నేత,స్టేట్ ప్రధాన కార్యదర్శి బోగ జగదీష్ నేత కొనంపేట నర్సింగ్ రావు నేత వంశీ నేత తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కిరాణా షాపులో మద్యం స్వాధీనం



**నారాయణపేట, మార్చి 23 (నిఘా న్యూస్):** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పేరపల్ల గ్రామంలో కూతల ఆంజనేయులుకు చెందిన కిరణం షాప్ లో 15 లీటర్ల లిక్కర్, అశోక్ అనే వ్యక్తికి చెందిన హోటల్లో 7.38 లిటర్ల లిక్కర్ వాటి విలువ ఉంటుందని టాస్క్ ఫోర్స్ పోలీసులు వివరించారు. బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున బెల్టు షాపులలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి అమ్ముతున్న కూతల ఆంజనేయులు, అశోక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## మార్కెట్ పనులను పరిశీలించిన జయ వీర్ రెడ్డి



**నాగార్జున సాగర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో నిర్మాణంలో ఉన్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి శనివారం పరిశీలించారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు వేగవంతం చేయాలని త్వరలోనే నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నందికొండ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్ ఈర్ల రామకృష్ణ పగడాల నాగరాజు ఉంగరాల శ్రీను చిన్ని సురేష్ ,వినయ్ ఖాసిం,తేజ,శివ తదితరులు పాల్గొన్నారు.

## డిస్పోజెక్ట్ సిరంజీల విడుదల



**హైదరాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్):** ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా ప్రపంచంలోనే డిస్పోజబుల్, ఆటోడైజబుల్ సిరంజీల తయారీలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన హిందుస్థాన్ సిరంజిస్ అండ్ మెడికల్ డివైజెస్(హెచ్ఎండీ) మొట్ట మొదటిసారిగా సురక్షిత సూదితో కూడిన డిస్పోజెక్ట్ సింగిల్ యూజ్ సిరంజీలను హైదరాబాద్లో విడుదల చేసినట్లు హెచ్ఎండీ ప్రతినిధులు సోహైల్ నాథ్, రాజీవ్ నాథ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో సూది గాయాల నుంచి ఆరోగ్య కార్యకర్తలను రక్షించేందుకు ఈ సురక్షిత సిరంజీలను అభివృద్ధి చేశామన్నారు. డిస్పోజెక్ట్ సురక్షిత సిరంజిలు ఆరోగ్య కార్యకర్తలలో హెపటైటిస్, హెచ్ఐవికి దారితీసే ఎన్ఎస్ఐలను ఇది నిరోధిస్తుందని అన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు చేయాలి



**విశాఖపట్నం, మార్చి 23 (నిఘా న్యూస్):** భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా పెందుర్తి పరిధిలోని పరవాడ వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ భగత్ సింగ్ సాధిస్తాం భగత్ సింగ్ ఆశయాలను అని నినాదాలు చేశారు. భగత్ సింగ్ జీవితం నేటి యువతకు ఎంత ఆదర్శంగా ఉంది, దేశంలో కుల మతాల మధ్య చిచ్చు లేపి పబ్బం గడుపుకునే నేటి బిజెపి మతోన్మాదం విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కోరారు.

# సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు గౌడ్

### అధికారికంగా ప్రకటించిన కేసీఆర్



**హైదరాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) సికింద్రాబాద్ లోక్ సభ అభ్యర్థిగా ప్రస్తుత సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ పేరును పార్టీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కెసిఆర్ చర్చించి పద్మారావును పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు.బిజెపి తరఫున కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరఫున ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బరిలో ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీ నిచ్చే దీటైన అభ్యర్థి పద్మారావుగా ఆయన పేరును అధినేత ఖరారు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ తో పాటు కలిసి నడిచిన పద్మారావు గౌడ్ పార్టీ పట్ల, కేసిఆర్ పట్ల వీర విధేయుడుగా ఉన్నారు. 2001 లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీలో చేరిన పద్మారావు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2001- 2004 వరకు ఆయన కార్పొరేటర్ గా ఉన్నారు. 2004లో టిఆర్ఎస్ పార్టీ తరఫున సికింద్రాబాద్ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009 లో సనత్ నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పద్మారావు, కాంగ్రెస్ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో మళ్ళీ టిఆర్ఎస్ పార్టీ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గంలో ఎక్సైజ్, ఆబ్కారీ, క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రిగా పద్మారావు గౌడ్ పనిచేశారు. 2018 ముందస్తు ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలో నుంచి మరోసారి గెలుపొందారు. 2018 లో తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# భగత్ సింగ్ బాటలో యువత నడవాలి

### కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్



**షాద్ నగర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** షాహిద్ భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ కేసంపెట్ గేట్ వద్ద భగత్ సింగ్ కాలనీలో గల భగత్ సింగ్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నేత పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లత్యాగంమరువనిదిఅని,23ఏళ్ల వయసులో నడి యవ్వనంలో దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్. ఆయనతో పాటు ఆయన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ ను ఉరి తీశారు. ముగ్గురు స్నేహితులు ఒకేసారి దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు. అందుకే భారతదేశ చరిత్రలో ఆరోజు మరుపురానిది అన్నారు. నేటి యువత భగత్ సింగ్ చరిత్రను చదివి, వారి ఆశయ సాధనలో భాగం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు రోమియో రమేష్, స్నేహ మిత్రమండలి సభ్యులు నక్కల వెంకటేష్ గౌడ్ మలినేని సాంబ శివ రావు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బస రాజు, కార్మిక సంక్షేమ సంఘం నాయకులు సుధాకర్ గౌడ్ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ నాయకులు రాజేష్, భాస్కర్, నాయి బ్రహ్మన్న సంఘం నాయకులు శ్రీకాంత్, కాలనీ వాసులు నల్లమోని బిక్షపతి నదికుడ నర్సింలు, ధనుష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డి పల్లెలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 23 (నిఘా న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైనది ఈ నెల 25న హోలీ వేడుక ల్లో భాగంగా నిర్వహించే శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యా ణ మహోత్సవాలకు శ్రీదేవి, భూదేవి సహిత బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ను సంతాన లేని వారికి సంతానం కలుగ చేసే దేవాలయం కు రంగులు దిద్దుతూ విద్యుద్దీపాలంకరణలతో దేవాలయాల ప్రాంగణాల్లో చలువ పందిళ్లు, ఇతర ఏర్పాట్లలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు నిమగ్నమయ్యారు.. ఈ కల్యాణం అనంతరం మహాఅన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయానున్నారు. ఉమ్మడి ఖమ్మం ,భద్రాద్రి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మండల కేంద్రంలోని లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం పరిసర ప్రాంతాలలో బ్రహ్మోత్సవాలకు పెట్టింది పేరు. ఇక్కడ కొలువై ఉన్న భూదేవీ శ్రీదేవీ సమేత వేంకటేశ్వరస్వామి వారు సంతాన వేంకటేశ్వరు నిగా ప్రసిద్ధి చెంది భక్తులతో పూజలందు కొంటున్నా స్వామి 23 వ తేదీ శనివారం నుండి 28 వ తేదీ గురువారం వరకు వార్షిక బ్రహ్మోత్స వాలు ఆరు రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతూ ఏర్పాట్ల ముమ్మరంగా సాగుతున్నాయి 25 వ తేదీ సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం. జరగనుందని, శ్రీశ్రీశ్రీ త్రిదిండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాసనములతో శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తముగా ద్రావిడ ప్రబంధ వేద పురాణాది పారాయణాదులతో అత్యంత వైభవంగా ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ తెలియజేశారు. దేవాలయమునందు పాంచరాత్ర ఆగమ శాస్త్ర రీత్యా నిత్యోత్సవ, వారోత్సవ. వక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవాదులే కాక లక్ష్మీ శరన్నవరాత్రులు, ధనుర్మాస దీక్ష, గోదాకళ్యాణం కూడా శాస్త్రీయ పద్ధతులలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేయు భక్తుల సౌకర్యార్థంచలువ పందిర్లు, మంచినీటి వసతి, వైద్యశిబిరం, తాత్కాలిక వసతి సౌకర్యాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# సర్ మౌంట్ స్కూల్లో సైన్స్ విజ్ఞాన వేదిక



**ఉప్పల్, మార్చి 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ గణేష్ నగర్ లోని సర్ మౌంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ విజ్ఞాన వేదిక ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.పిల్లలు చేసిన సైన్స్ ప్రాజెక్టు ప్రతి ఒక్కరిని ఆలోచించేలా విధంగా ఉన్నాయి. పిల్లలు చేసిన ప్రాజెక్టులలో ముఖ్యంగా మనిషి గుండె పనితీరు, డయాలసిస్, వ్యర్థ పదార్థాల ద్వారా విద్యుత్ తయారు, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ఎలా, పర్యావరణాన్ని రక్షించుకోవడం ఎలా, వ్యవసాయ ఉత్పత్తుల్లో పెస్టిసైడ్స్ వాడకుండా తగ్గించడం ఎలా, నిజజీవితంలో జరుగుతూ సైన్స్ కి సంబంధించిన ప్రతి ఒక్క ప్రాజెక్టు ద్వారా ఆలోచించే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఐసీటీ సైంటిస్ట్ రమేష్ పిల్లలు చేసిన ప్రాజెక్టులు వాళ్ళు వివరించే విధానం చూసి హర్షం వ్యక్తం చేశారు. చిన్నప్పటినుంచి సైన్స్ పైన అవగాహన కల్పించి ఇలాంటి విషయాలను పిల్లల ద్వారా ప్రాజెక్టుల రూపంలో తెలియచేస్తూ సైన్స్ ని నిజ జీవితంలో అన్వయించుకొని ప్రతి ఒక్కరు సైంటిస్ట్ కావాలని ఆయన తెలిపారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మనిషిని చీకటి నుండి వెలుగులోకి తీసుకొచ్చింది సైన్స్ అన్నారు. సర్ మౌంట్ చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమం ఊహించిన స్థాయి కన్నా గొప్పగా ఉంటుందని మా పిల్లలు ఇంట్లో ఉండటం కన్నా స్కూల్ కి వెళ్లడానికి ఇష్టపడతారని అన్నారు.

# సమాచార హక్కు జిల్లా కన్వీనర్ గా తాడూరి



**ఉప్పల్, మార్చి 23 (నిఘా న్యూస్):** సమాచార హక్కు చట్టం కార్యకర్త తాడూరి గగన్ కుమార్ కు సమాచార హక్కు సాధన సమితి తెలంగాణ రాష్ట్ర మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గాదెపాక మధుకుమార్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుండి సమాచారాన్ని పొందడం భారతీయ పౌరుల ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా తీసుకువెళ్లాయని తెలిపారు. 2005 సంవత్సరంలో అప్పటి కేంద్ర యూపీఏ ప్రభుత్వం హయాంలో ఎందరో మేధావుల కృషి ఫలితంగా ఈ చట్టం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని గుర్తుకు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టానికి పూర్వ వైభవం తీసుకు రావాలని అందులో భాగంగా రాష్ట్ర సమాచార కమిషన్ లో పూర్తిస్థాయి కమిషనర్లను నియమిస్తూ, బలమైన కమిషన్ను ఏర్పాటు చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించే ప్రతి సమాచారం సమాజ హితం కోసం ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు. అందులో భాగంగా తన వంతుగా సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను చట్టం ద్వారా వెలుగులోకి తీసుకొస్తూ సమాజానికి మేలయ్యే విధంగా ముందుకు సాగడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పెరిక అభిలాష్, నవీన్, ప్రవీణ్ జ్ఞానమాల టీం నర్సింహ్మా చారి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద మృతులకు ఎమ్మెల్యే నివాళులు



**నాగార్జునసాగర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** పెద్దవూర మండలం నాయనవని కుంట దగ్గర శుక్రవారం రాత్రి జరిగిన ట్రాక్టర్ బైకును ఢీకొట్టిన రోడ్డు ప్రమాదంలో హిల్ కాలనీ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు నూకం అఖిల, పల్లవ్వుల కార్తీక్ మృతి చెందడం జరిగింది. ప్రమాద విషయం తెలుసుకున్న నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి మృతి చెందిన యువకుల పార్థివ దేహానికి కమల్ నెహ్రూ హాస్పిటల్లో నివాళులర్పించారు. అనంతరం మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు వాళ్ల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

### జిల్లా బిజేపీ కార్యదర్శి సాయం వెంకయ్య



**చింతూరు, మార్చి 23 (నిఘా న్యూస్):** రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య పేర్కొన్నారు. ఈ మేరకు తులసిపాక గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పని చేయాలని బిజెపి కూటమి అభ్యర్థులు గెలుపుకై కృషి చేయాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బుల్లి కొండలు దొర, మండల అధ్యక్షుడు డివిఎస్ రమణారెడ్డి మండల కో కన్వీనర్ కట్టం మత్తయ్య, బిజెపి నాయకులు మడుగు కన్నారావు, ఇరకం శ్రీరాములు, కట్టం బుజ్జి, ఇరకం వెంకటేష్, ముత్తయ్య, కట భాస్కర్, కట్టం. నవీన్,మడివి.రవి, కట్టం, దారయ్య, రాము, సురేష్, కట్టం రాధ, ఇరకం బుచ్చమ్మ, రాములమ్మ, కట్టం సీతమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కు ఘన నివాళులు



**పహాడీషరీఫ్, మార్చి 23 (నిఘా న్యూస్):** భారతమాత గొప్ప వీరుడు భగత్ సింగ్ అని జల్ పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం ఉపాధ్యక్షులు నాగార్జున అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలో పెబ్బేటి నాగార్జున ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ విముక్తి కోసం ప్రజల స్వేచ్ఛగా జీవించడం కోసం చిరుప్రాయంలోనే తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన భగత్ సింగ్ గొప్ప వీరుడు అని కొనియాడారు.నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు వాసు బాబు కోటి విద్యాలయ చైర్మన్ సచిన్ సోనీ,బోడ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం



**మేడిపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్విఎంహోటల్ నందు జరిగిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వారి వార్షికోత్సవ, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలని తద్వారానే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహం గురువులతో పాటు తల్లిదండ్రులు అందిస్తూ విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థి విద్యార్థుల కళ ప్రదర్శనలు డాన్సులు నృత్యాలు వీక్షకులకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల పాఠశాల ఎం.డి సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సూఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా శనివారం భగత్ సింగ్ యువజన మండలి అధ్యక్షులు సాయిని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు డి.సాయికుమార్, వినీత్, గణేష్, ఆనంద్, చందు, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.**

*-పీర్జాదిగూడ, మార్చ్ 23 (నిఘా న్యూస్):*



రాష్ట్రం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగరి ప్రితమ్ ను కారేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం కలిశారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పుట్టిన రోజు కావటంతో ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బందయ్య, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

*-కారేపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):*

## పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 23 (నిఘా న్యూస్):** పదో తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి.శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## కుష్ఠు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే



**వలిగొండ, మార్చి 24(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కుష్ఠు వ్యాధిగ్రస్తులు గుర్తింపు ఇంటి సర్వేలో భాగంగా శనివారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వేములకొండ వైద్య సిబ్బంది హై రిస్క్ ఏరియాలు ,దుప్పల్లి గ్రామ క్రాస్ రోడ్ వద్ద ఉన్న రైస్ మిల్లోని హమాలీ కార్మికులకు మరియు వెములకొండ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఇటుక బట్టి కార్మికులకు అరూర్. గ్రామం వద్ద గల కోళ్ల పరిశ్రమ లోని కార్మికులకు,వారి చర్మం పై ఉన్న మచ్చలను పరిశీలించి ,కుష్ఠు వ్యాధి లక్షణాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నోడల్ పర్సన్ అధికారి జడిగే సత్తయ్య ,ఆరోగ్య కార్యకర్తలు కె శోభారాణి, జే వినోద, ఎన్ అనిత , ఏ వెంకటేష్,ఆషా కార్యకర్తలు వి రాణి, ఎం సంతోష, ఎన్ సుజాత, జీ రామలీల తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కి భారత రత్న ప్రకటించాలి

### ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్




**మేడిపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద శనివారం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. వారి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయకులు అరవింద్ బన్నీ సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి లక్ష్మారెడ్డి కాలేజ్ లో వర్క్ షాప్



**మేడ్చల్, మార్చి 23 (నిఘా న్యూస్):** మర్రి లక్ష్మారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కాలేజీలో లర్నింగ్ ఆఫ్ అల్ గరితో సేమ్ కంట్రోల్ ఆఫ్ మిషన్ అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ లు వీ జోషి మనోహర్, హెచ్ ఓ డి ఈఈఈ డిపార్ట్మెంట్, రాహేలు, జాన్సన్ రెసిడెన్సి యూనివర్సిటీ బెంగళూరు నుండి రీసెర్చ్ అసోసియేషన్ తెలంగాణలోని వివిధ కళాశాల నుండి ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోఎలక్ట్రికల్ మిషిన్ల వేగాన్ని నియంత్రించడానికి పైథాన్ ద్వారా మిషన్ లెర్నింగ్ అలగరిథంలను ఎలా వర్తింపజేయాలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాసరావు, వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం దిలీప్ కుమార్, ప్రొఫెసర్ ఏ సుధాకర్, ఈ ఈ ఈ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై డిఎస్పి సమీక్ష

**నారాయణపేట, మార్చి 23 (నిఘా న్యూస్):** సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో మక్తల్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డి.ఎస్.పి ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా



నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసుల చేదన గురించి అన్ని కోణాల్లో సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. దొంగతనాల నిర్మూలన కోసం రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. పార్లమెంట్ ఎలక్షన్స్ నీ దృష్టిలో ఉంచుకునీ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ చంద్ర శేఖర్, ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, శ్రీనివాసులు, నవీద్, అబ్దుల్ ఖాదర్, ఆచారి, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో ఘనంగా షహీద్ దివస్

**బాగ్ అంబర్ పేట్, మార్చి 23 (నిఘా న్యూస్):** దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమికొట్టడానికి, భారత్ మాత విముక్తి సంకెళ్లను తెంచాడానికి అతి చిన్న వయసులో ఉరి కంబాలకు వేలాడి అమరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల వర్ధంతి సందర్భంగా శనివారం షహీద్ దివస్ ను నిర్వహించారు. బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి రోహిత్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ప్రాణ త్యాగం చేసిన భరతమాత ముద్దు బిడ్డలు షహీద్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురువుల త్యాగాలని గుర్తు చేసుకుంటూ నేటి యువతరం భారత దేశ అభివృద్ధిలో, సమగ్రతలో పాల్గొని వారి సిద్ధాంతాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దత్తు ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కోడూరు సురేష్, ఏదెల్లి భాస్కర్, అసెంబ్లీ కోకన్వీనర్ అచ్చిని మహేష్, పేదూరి కృష్ణ గౌడ్, గోవర్ధన్ రెడ్డి,




రంగంపల్లి రాజు, ఇమ్మిడి రఘునందన్, ఎల్ శ్రీనివాస్,చిట్టిబాబు, రామ్ రెడ్డి శివకుమార్ మల్లారెడ్డి, హరి నాయక్ అంబటి శ్రీనివాస్ ధనంజయ మహిళా మోర్చా అధ్యక్షురాలు సునంద, ప్రధాన కార్యదర్శులు కవిత వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు, మార్చి 23 (నిఘా న్యూస్):** వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిఘా న్యూస్ విలేఖరితో ఆయన మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా వంటి పూట బడులు ప్రారంభం కావడంతో ఎంతోమంది చిన్నారులు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరడానికి సరదా కోసం తోటి స్నేహితులతో కలిసి సమీపంలోని చెరువులు, కుంటలు, బావులు



విధితమేనని అన్నారు.గతంలో ఈతకు వెళ్లిన విద్యార్థులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినా సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఎండలు విపరీతంగా పెరుగుతున్నందున పిల్లలు ఇంటి నుంచి బయటకు పంపించవద్దని కోరారు.మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు చేతికిచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని,మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే

వద్దకు ఈతకు వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు. ఈత సరదా కోసం వెళ్ళిన పిల్లలకు నీటిలో లోతు తెలియక ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉందని,గతంలో పెబ్బేరు పిజెపి కాలువలో చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామాల్లోని బావులో విద్యార్థులు మృతి చెందిన విషయం అందరికీ యజమానిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు పిల్లలకు మేధశక్తిని ఉపయోగపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లల కాలక్షేపం అయ్యేలా చూడాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కోరారు.

## జగనన్నతోనే పేద ప్రజల సంక్షేమం

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రాజశ్రీ

**కోరుకొండ, మార్చి 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజశ్రీ పేర్కొన్నారు. సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామంలో రాజశ్రీ గ్రామంలోని నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటిలోని మహిళలకు బొట్టు పెట్టి మహిళలతో మమేకమవుతూ ఇంటింటికి తిరిగి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజశ్రీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పాలన కొనసాగించారన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల జీవన పరిస్థితులను పెంపొందించారన్నారు.రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రావాలంటే మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై



ఓటు వేసి మన ఎమ్మెల్యే జగ్గంపూడి రాజా ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతరానికి మార్గదర్శి భగత్ సింగ్: బాగం

**ఖమ్మం, మార్చి 23 (నిఘా న్యూస్):** నూనూగు మీసాల ప్రాయంలో ఉరి తాడును ముద్దాడిన భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తొమ్మిదేళ్ల స్వాతంత్ర్య పోరాటంతోనే శతాబ్దాల కీర్తిని సొంతం చేసుకున్న భగత్ సింగ్ అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికైనా మరువలేని మహోన్నత ఉద్యమనేత అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల చిత్ర




పటాలకు పూలమాలలు వేసి ఘనంగా -నివాళులర్పించారు.ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ 14 ఏళ్ల ప్రాయంలో స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టిన భగత్ సింగ్ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారన్నారు. యుక్త వయస్సులోనే ఆయన ఇచ్చిన సందేశం స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపును రూపును తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి. ఎస్ కె జానిమియా,శింగు నర్సింహారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి -శివరామకృష్ణ. మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ, పోటు పూర్ణచంద్రరావు, మద్దోజు శ్రావణ్, ఉపేందర్, శ్రీనాథ్ధి, మహేష్, చందులాల్ నాగులమీరా, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ లో జాందర్స్ టీ సెంటర్ ను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పార్లమెంట్ అభ్యర్థి సునీత రెడ్డితో కలిసి టీ తాగారు.

*గౌతమ్ నగర్ మార్చ్ 23 (నిఘా న్యూస్):*

## జనగామ సభకు హాజరైన బిఆర్ఎస్ నేతలు




**కారేపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన జనగామలో పట్టభద్రుల ఎన్నిక సన్నహాక సమావేశానికి శనివారం కారేపల్లి మండల నాయకులు హాజరైనారు. వైరా నియోజవర్గ మీడియా ఇంచార్జీ ఎస్కే.గౌసుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు జనగామ సమావేశంకు హాజరైనారు. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఏనగుల రాకేష్ రెడ్డిలు పాల్గన్ని కార్యకర్తలు దిశానిర్దేశం చేశారని గౌసుద్దీన్ తెలిపారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అజ్మీర నరసింహ, భూక్యా నరసింహ, దారావత్ వికాస్ బానోత్ రాజేష్ దేవరాజు తదితరులు హాజరైనారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు



**కారేపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్):** నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు నమోదు చేస్తామని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారామ్ అన్నారు. శనివారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై ఆధ్వర్యలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నింబధనలు తప్పించుకోవటానికి వాహనం నెంబర్ ప్లేట్ లేకుండా కొందరు, అస్పష్ట నెంబర్‌ప్లేట్‌మరి కొందరు వాహనాలను నడుపుతున్నారన్నారు. వివిధ నేరాలకు పాల్పడే వారు సైతం నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని తెలిపారు. వారికి చెక్ పెట్టేందుకు వాహనాల తనిఖీ చేస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ వేయని వాహనదారులపై 420/ 511 సెక్షన్ల తో పాటు ఎంఈ చట్టం క్రింద కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## తాడూరు చంద్రయ్యకు ఎమ్మెల్యే నివాళులు



**భువనగిరి, మార్చి 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం భువనగిరి పట్టణంలో గుండెపోటుతో మృతి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రవేట్ స్కూల్ ల రాష్ట్ర నాయకులు శ్రీ చైతన్య విద్యాలయం చైర్మెన్ తాడూరు చంద్రయ్య పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి.పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మెరుగు మధు,టాస్మా అసోసియేట్ ప్రెసిడెంట్ పాలకూర్ల వెంకటేశం, కాసుల వెంకటేశం, గుర్నాథ్ పెల్లి మల్లేశం, మల్ల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికైన మాజీ ఉపసభాపతి తీగుళ్ల పద్మారావు గౌడ్ ను కలిసి అభినందనలు తెలియజేసిన రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్.

-గోల్నాక, మార్చి 23 (నిఘా న్యూస్):

## మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా సుగుణ రెడ్డి



బాలాపూర్, మార్చ్ 23 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడకు చెందిన మంగన్నగారి సుగుణ రెడ్డి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండెమౌని జయమ్మ ముదిరాజ్ చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సుగుణ రెడ్డి మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మహిళల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చినగారి లక్ష్మారెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ 17వ వార్డు కార్పొరేటర్ పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, జిల్లెలగూడ వివేక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మంగన్నగారి రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

## పెబ్బేరులో దొంగల ముఠా అరెస్ట్



పెబ్బేరు, మార్చి 23 (నిఘా న్యూస్): వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీసులు ఓ దొంగల ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. శనివారం దొంగలు కర్నూల్ జిల్లాకు చెందిన కావేటి శ్రీనివాసులు,పాన్ గల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన రామాంజి,ఎల్లస్వామి ముగ్గురిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. మిగతా ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. అయ్యవారిపల్లి గ్రామంలో,రంగాపురం బైపాస్‌లో రెండు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు.వారి దగ్గర నుంచి లక్ష యాభై అయిదు వేల రూపాయల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.కావేటి శ్రీనివాసులు కొంత కాలంగా వివిధ ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉన్నారు.20కి పైగా కేసులు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. కేసును ఛేదించేందుకు కృషి చేసిన కానిస్టేబుల్ వెంకట్రాములు, నరసింహ్మా, ఆనంద్ ను ఎస్ఐ అభినందించారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన బిఆర్ఎస్

### కాంగ్రెస్ గెలుపుతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తిరిగి స్వేచ్ఛ వాయులు పీలుస్తుంది



మల్కాజ్గిరి, మార్చి 23 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రజాపాలనతో తెలంగాణలో ప్రజాస్వామ్యం పునర్నిర్మించ బడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఆర్ బిల్డర్స్ అండ్ కన్స్ట్రక్షన్ అధినేత ఆర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం తన సోదరుడు రాజేష్ తో కలిసి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ నూతన చైర్మన్ ప్రీతం ను గాంధీభవన్లో కలిసి పుష్పగుచ్చంతో సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన ఎస్సీలకు చేయూతను అందించాలని ప్రీతం ను విజ్ఞప్తి చేశారు. బి ఆర్ ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం కూని అయిందని కాంగ్రెస్ గెలుపుతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తిరిగి స్వేచ్ఛ వాయువులు పీలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద మధ్య తరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా బాధ్యతలు నిర్వహించడం సంతోషకరమని ఆయన అన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, మార్చి 23 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం పుట్టినరోజు సందర్భంగా పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలకు చెందిన వారికి తోడుగా నిలుస్తూ సహాయం చేయాలని, యువతకు ప్రేరణగా నిలవాలని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో జంగాచారి, ఐలేష్ యాదవ్, పవన్ గౌడ్, వంగూరి పరమేష్, యాసారం నగేష్, సోమయ్య, మణిరాం నాయక్, మహ్మద్ మజార్, నాగరాజు, జయందర్, కాటపాక కుమార్, సునిల్, పంగరాజు, మహేష్ యాదవ్, సుధీర్, శ్రీకాంత్ పటేల్, జలగం శరత్, భరత్, కపిల్, విష్ణు, మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్, శారద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని గద్దె దించేందుకు.. యువత కార్యోన్ముఖులు కావాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా
- సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అమరుల వర్ధంతి



కొత్తగూడెం, మార్చి 23 (నిఘా న్యూస్): పరాయి పాలన నుంచి దేశాన్ని విముక్తి చేయడం కోసం తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించిన సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాల స్ఫూర్తితో యువకులు, విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్ చూపిన మార్గంలో యువకులు ముందుకుసాగుతూ పాలకులదోపిడి విధానాలపై బలమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో దేశపాలకులు యువత భవితవ్యాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. లక్షలాది మంది ఉన్నత చదువులు చదివి రోడ్ల వెంట తిరుగుతున్నప్పటికి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు.అనునిత్యం ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న యువతరం పెడ దోరణులవైపు పయనించ కుండా నూతన సమాజంకోసం పోరాడాలని కోరారు. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నారని, దేశ సంపదను తెగనమ్ముకుంటున్నారని అన్నారు. ఈ పరిస్థితిలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపిని గద్దెదింపేందుకు యువకులు, విద్యార్థులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఉల్లోజు వెంకట్, షహీన్, విజయలక్ష్మి, సోమయ్య, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అవివేకి చింతా ప్రభాకర్

- మల్లన్న సాగర్ దోపిడీ వెంకట్ రామ్ రెడ్డి హయాంలోనే జరిగింది
- మోది సునామీ లో బిఆర్ఎస్ కొట్టుక పోవడం ఖాయం
- బిజెపి ఇంఛార్జి పులి మామిడి రాజు



సంగారెడ్డి, మార్చ్ 23 (నిఘా న్యూస్): దేశంలో బిజెపి మూడో సారి అధికారం లోకి రావడం ఖాయమని సంగారెడ్డి బిజెపి నియోజక వర్గ ఇంఛార్జి పులి మామిడి రాజు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ బిఅర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాజకీయ అవగహన లేని వ్యక్తిగా మాట్లాడుతున్నరని అన్నారు.10 ఏండ్ల బి అర్ ఎస్ పాలనలో అతను వెలగబెట్టింది ఏమి లేదని తెలిపారు. బిజెపి ఎంపి అభ్యర్ధి రఘునందన్ పై అర్ధరహిత మాటలు మానుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హెూదాలో ఉన్నప్పుడే మల్లన్న సాగర్ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భారీ అవినీతి దాగి ఉందని అన్నారు. అధికార ప్రభుత్వం కు తన అధికారం తాకట్టు పెట్టారని అన్నారు. ప్రజల సంక్షేమ బిజెపి ద్వారనే సాధ్యమాన్నరు. అవినీతి రహిత పాలన నరేంద్ర మోదితోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలు కల్పించిన అధికారం బిఅర్ఎస్ పార్టీ దుర్వినియోగం చేసిందని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ లో రెండు స్థానాలు బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు అంటే అవినీతికి దోపిడీకి కేరాఫ్ గా మారారని తెలిపారు. లిక్కర్ స్కాంలో జేలు ఊచలు లెక్క పెడుతున్న అహంకారంతో నేతలు మాట్లాడు తున్నరని తెలిపారు. త్వరలోనే బిఆర్ ఎస్ పార్టీ ఖాళీ కానున్నదని న్నారు. నేటికీ మల్లన్న సాగర్ రైతులకు బాధితులకు న్యాయం జరుగలేదని. బిజెపి అధికారంలోకి రాగానే బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



మల్కాజ్గిరి, మార్చి 23 (నిఘా న్యూస్): మల్కాజ్గిరి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మౌలాలి డివిజన్ గణేష్ నగర్ కు చెందిన మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి 1.5 లక్షల రూపాయల విలువ గల మంజూరైన పత్రాన్ని లబ్ధిదారులకు మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, మధుసూదన్ రెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన పూర్వ విద్యార్థులు



తూప్రాన్, మార్చి 23 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ పదవి బాధ్యతలు చేపట్టడంతో చైర్ పర్సన్ దంపతులను పూర్వ విద్యార్థులు కలిశారు. అనంతరం వారిని పూలమాలతో సత్కరించి పూర్వ విద్యా ర్థులు మాట్లాడుతూ మనలో ఒకడు చైర్ పర్సన్ గా ఎదగడం కృష్ణను అతని భార్య మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి సంతోషకరమైన విషయమన్నారు. పూర్వ విద్యార్థుల మైన మనందరం ఏకమై మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు అండగా నిలబడి పలు సేవ కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వస్తామన్నారు. త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. పూర్వ విద్యార్థులందరం కలిసి చర్చించి ఏలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టాలో పేదలకు అవసరమైన సౌకర్యాలపై విచారణ చేపట్టిన తర్వాత మా పూర్వ విద్యార్థుల తరపున సేవ కార్యక్రమాలను ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. ఇలాగే మనలో మనం అందరం కలిసి కట్టుగా ఉండి పూర్వ విద్యార్థు లందరం కూడా ఏదో ఉన్నత స్థాయికి ఎదిగుతుంటే ఉండే సంతోషం అంతఇంతా కాదని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఏలాంటి అడ్డంకులు వచ్చిన మేము ఉన్నామన్న సంగతి మరచిపోకుండా ఉండాలని నూతనంగా ఏర్పడిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిష్టారెడ్డి, దళిత జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు చండి శ్రీనివాస్, రఘువతి రెడ్డి, యాదగిరి, రమేష్, ఎండి షఫీ, ప్రభాకర్, శ్రీనివాస్, నాగరాజు రెడ్డి, రవి, నాగరాజు, కౌన్సిలర్ భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుడిని సమస్యలు తెలిసిన వ్యక్తిని

### చట్టసభకు వెళ్లే అవకాశం ఇవ్వండి

### జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ



కోరుకొండ, మార్చ్ 23 (నిఘా న్యూస్): సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన నాకు చట్టసభకు వెళ్లేందుకు ఒక అవకాశం ఇవ్వాలని రాజానగరం నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి తరపు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ అనే నేను పోటీ చేస్తున్నానని ఆయన అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి తరఫున ఎమ్మెల్యేగా నిర్ణయించడం జరిగిందని, స్థానికుడును, ఒక సామాన్య రైతు బిడ్డనను, నియోజకవర్గంలో గల ప్రతి గ్రామంలో ఉన్న పరిస్థితుల్లో చట్టసభకు వెళ్లేందుకు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లను ఆయన కోరారు. ఏ విధమైన రాజకీయ నేపథ్యం లేని కుటుంబమని జనసేన టిడిపి బిజెపి కూటమిలో ఎంత పెద్ద పార్టీలు కలిసి నాకు టిక్కెట్ ఇవ్వడమనేది అత్యంత అరుదైన విషయం అన్నారు. ఇటువంటి అవకాశం మరొకసారి వచ్చే అవకాశం లేదని, ప్రతి ఒక్కరు పెద్ద మనసుతో కులమతాలకు అతీతంగా ఆదరించి గెలిపించాలని బలరామకృష్ణ కోరారు.

# డౌన్ సిండ్రోమ్ జన్యుపరమైన రుగ్మత

### చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మౌనిక



వికారాబాద్, మార్చి 23 (నిఘా న్యూస్): డౌన్ సిండ్రోమ్ అనేది చిన్నారులలో సంక్రమించే జన్యుపరమైన రుగ్మత అని చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మౌనిక వెల్లడించారు ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డే ను పురస్కరించుకుని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ అదనపు క్రోమోజోమ్ 21వ క్రోమోజోమ్ లో ఉండడం మూలాన, మోజాయిక్ సాధారణ, అసాధారణ కణ మిశ్రమం, లేదా ట్రాన్స్ లోకేషన్ ద్వారా వ్యాపిస్తుందని వివరించారు. చిన్నారులలో కనిపించే లక్షణాలు.. తల పరిమాణం, చెవుల పరిమాణం చిన్నగా ఉండడం, మెడ భాగం పొట్టిగా ఉండడం, కనురెప్పలు పైకి ఉండడం, తక్కువ స్థాయిలో ఎత్తు పెరగడం, అరచేతిలో ఒకే గీత కనిపించడం, నాలుక పెద్దగా ఉండడం చదునైన ముఖం, బుద్ధి మాంద్యం ఏర్పడడం, కొన్ని రంగాలలో మాత్రం నైపుణ్యత కలిగి ఉంటారని తెలిపారు. ఈ చిన్నారులలో నైపుణ్యత ఉండే కళల పైన తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. డౌన్ సిండ్రోమ్ నిర్ధారణ.. మహిళా గర్భం దాల్చిన ప్రారంభ దశలో వైద్య పరీక్షల ద్వారా, అల్ట్రా సౌండ్ వైద్య పరీక్ష ద్వారా, రక్తంలో ట్రిపుల్ మార్క్ వైద్య పరీక్షల ద్వారా డౌన్ సిండ్రోమ్ నిర్ధారణ అవుతుందని పేర్కొన్నారు. తదనంతరం పుట్టిన శిశువులలో ముఖ లక్షణాలతో, ఎదుగుదల లోపం వలన, గుండె సంబంధిత ఇబ్బందులు, క్రోమోజోమ్ అనాలసిస్ ద్వారా (కారియో టైపింగ్ తో) డౌన్ సిండ్రోమ్ నిర్ధారణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చికిత్స.. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ తో చిన్నారుల ఆరోగ్యం మెరుగు పడటానికి ఆస్కారం ఉందని వివరించారు. ఇది చాలా తక్కువ మంది చిన్నారులలో డౌన్ సిండ్రోమ్ వ్యాపిస్తుందని వివరించారు. నగరంలోని ముషీరాబాద్ గాంధీ నగర్ లోని నర్మదా ఆసుపత్రిలో డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్యంలో డాక్టర్ మౌనిక చిన్నారులకు ఉన్నతమైన వైద్య సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా సాయినాథ్ డయాగ్నొస్టిక్ కేంద్రంలో సైతం చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వారు వెల్లడించారు.

## పెద్దికి మద్దతుగా... గాంధీ భవన్ కు బయలు దేరిన కాంగ్రెస్ శ్రేణులు



దేవరుప్పుల, మార్చి 23 (నిఘా న్యూస్): దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉండి కార్యకర్తలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ నిరంతరం మండలంలో కాంగ్రెస్ పార్టీనీ ముందుకు నడిపించి,యూత్ కు పెద్ద పీటవేసిన నాయకుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను అకారణంగా పదవినుంచి తొలగించి ప్రస్తుతం జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షునిగా ఉన్న నల్ల శ్రీరామ్ ను దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా నియమించిన సంగతి అందరికి తెలిసిందే. అందులో భాగంగానే నేడు దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యపేట రహదారి చౌరస్తా నుండి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని 32 గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,యూత్ నాయకులు, యువజన నాయకులు సుమారు 50 వాహనాలలో వందలాది మంది హైద్రాబాద్ లోని గాంధీభవన్‌కు బయలు దేరారు.

స్థానికుడిని.. మీలో ఒకడిని..

# ఆశీర్వదించి గెలిపించండన్న రాగిడి లక్ష్మారెడ్డి



నాచారం, మార్చి 23 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం, పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భేతి శుభాష్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ పలు విభాగాల అధ్యక్షులు, మహిళ, యువజన నేతలు, సీనియర్ నేతలు, ఉద్యమ కారులు మల్కాజిగిరి పార్లమెంటులో బీఆర్ఎస్ గెలుపు ఖాయంభారీ మెజారిటీతో బీఆర్ఎస్ గెలుస్తుందని నేతల ప్రకటన కష్టపడి పని చేసి మల్కాజిగిరిని కేసిఆర్, కేటీఆర్ లకు గిఫ్ట్ గా ఇద్దామని ప్రతిజ్ఞ రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేద్దాం పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం సోషల్ మీడియా విస్తృతంగా పనిచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రచార షెడ్యూలుపై త్వరలోనే ప్రణాళికలు చేసేందుకు మనకు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి. మల్కాజిగిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి జాతీయ పార్టీల వల్ల తెలంగాణ అభివృద్ధి శూన్యం అన్నారు. నన్ను ఆశీర్వదించండి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సభా ముఖంగా ప్రమాణం చేశారు.

## హెూలీ సంబరాల్లో విద్యార్థులు



ధర్మపురి, మార్చి 23 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండలంలోని కటికనపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హెూలీ పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఒకరిపై ఒకరి రంగులు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ సంబరాలు చేసుకున్నారు. అనంతరం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ.. హెూలీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు రాపర్తి రోజా,పొన్నం సంధ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన బునేడు, దుప్పటి గట్టు గ్రామాలలో ఎస్సై రామ్ లాల్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఈరోజు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

*-నారాయణపేట, మార్చి 23 (నిఘా న్యూస్):*

## పులివర్తి నాని కారుకు ప్రమాదం

### గుంటూరు దగ్గర వెనుక నుండి కారును ఢీకొన్న టిప్పర్

### క్షేమంగా ఉన్నానని. ఎవ్వరూ అధైర్యపడవద్దని ప్రకటన



**తిరుపతి, మార్చి 23 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొట్టింది. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరు కావడానికి విజయవాడ వెళ్తున్న పులివర్తి నాని కారుని గుంటూరు వద్ద టిప్పర్ ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాదంలో పులివర్తి నాని తో పాటు కారులో ఉన్న అందరూ సురక్షితంగా బయటపడ్డారు. కార్యకర్తలు, నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని క్షేమంగా ఉన్నానని ఆయన చెప్పారు.

## పోలీసుల ము మ్మర తనిఖీలు



**ధర్మపురి, మార్చి 23 (నిఘా న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో ఎస్ఐ-2 అశ్విని ఆధ్వర్యంలో పోలీసులు శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు. అక్రమంగా వాహనాలలో మద్యం,నగదు తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో స్టేషన్ కానిస్టేబుళ్లు రజినీకాంత్,సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి



**పాలకుర్తి, మార్చి 23 (నిఘా న్యూస్):** రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని పాలకుర్తి మండల పార్టీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షుడు దుంపల సంపత్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నియోజకవర్గ కో, సుంకరనేని కోటేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా సుంకరనేని కోటేశ్వర్ మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి 60 బూత్ అధ్యక్షులను చేతన్యం చేస్తూ బూతు లో పూర్తి కమిటీలను వేస్తూ. భవిష్యత్తు రాబోయే ఎన్నికల్లో ఇప్పటినుంచే ముందస్తుగా గ్రామాలలో చేరికలను ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామంలో బిజెపిని భలోపేతనికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, అమరేందర్, ఘనగాన రాజు, పిట్టల సైదులు, గుగ్గిళ్ల ముక్కద్దం తదితరులు పాల్గొన్నారు.

# బాటసింగారం సహకార సంఘం చైర్మన్ గా చేగూరి

**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** బాటసింగారం రైతు సహకార సంఘం నూతన చైర్మన్ గా చేగూరి భరత్ కుమార్ ఎన్నికయ్యారు. బాటసింగారం రైతు సహకార సంఘం చైర్మన్ లెక్కల విట్టల్ రెడ్డి పై గత నెల 8న 9 మంది డైరక్టర్ లు అవిశ్వాసం ప్రకటించడంతో జరిగిన బలపరీక్ష నెగ్గింది. దీంతో చైర్మన్ పదవి నుంచి లెక్కల విఠల్ రెడ్డిని డిసిఓ తొలగించారు.వెంటనే వైస్ చైర్ పర్సన్ నార్లకొండ మల్లమ్మకు చైర్మన్ ఎన్నిక జరిగే వరకు ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. చైర్మన్ పదవికి ఖాళీ ఏర్పడడంతో శనివారం జిల్లా సహకార అధికారి ( డిసిఓ) ధాత్రిదేవి సంఘం కార్యాలయంలో చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహించారు. సంఘం చైర్మన్ గా చేగూరి భరత్ కుమార్ ను ప్రతిపాదించగా 8 మంది డైరెక్టర్లు నార్లకొండ మల్లమ్మ , కొత్తపల్లి జైపాల్ రెడ్డి , లక్ష్మమ్మ , యాదిరెడ్డి , మహేందర్ రెడ్డి , రాములు , (శ్రీనివాస్ రెడ్డి , బాలనరసింహ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా ఎన్నికైన భరత్ కుమార్ కు డిసిఓ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ కుమార్ మాట్లాడుతూ బాటసింగారం రైతు



సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అందరి సలహాలు, సూచనలు తీసుకుని సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని గతంలో పాలన కంటే మెరుగైన పాలన అందిస్తామని అన్నారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ నార్లకొండ మల్లమ్మ జంగమయ్య యాదవ్, సంఘం డైరెక్టర్లు, అధికారులు, మేనేజర్ ఐలేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూమన ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన

**తిరుపతి, మార్చి 23 (నిఘా న్యూస్):** తిరుపతి మున్సిపల్ 13,14 డివిజన్ లో పరిధిలో టీటీడీ చైర్మన్,తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి శనివారం ఉదయం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి ని చేసుకోవాలని తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ కి ఓట్లు వేసి,భారీ మెజారిటీతోగెలిపించాలని కోరారు. భూమన కరుణాకర రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. భూమన కరుణాకర రెడ్డికి మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి, అడుగడుగునా దిష్టి తీస్తూ, పూలు జల్లుతూ స్వాగతించారు. తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ అములమ్మ ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. అమ్ములమ్మకు భూమన కరుణాకర రెడ్డి ఖండువా కప్పి, పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. భూమన అభినయ్ కి ఓట్లు వేసి గెలిపించు కుంటామని అమ్ములమ్మ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు జోరేపల్లి కాటయ్య ఆ పార్టీకి గుడ్ బై కొట్టి, వైఎస్సార్ సీపీలో



చేరారు. కాటయ్యకి భూమన కరుణాకర రెడ్డి వైఎస్సార్ సీపీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తిరుపతి అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నారని, అభివృద్ధిని చూసి భూమన అభినయ్ కి మద్దతు పలికేందుకే వైఎస్సార్ సీపీలో చేరినట్టు మీడియా ప్రతినిధులకు కాటయ్య తెలిపారు.

# అల్ఫోర్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**రామడుగు, నిఘా మార్చి 23 (నిఘా న్యూస్):** చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం పరివర్తన్ 2024 పేరుతో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకొని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ పాఠశాలలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మెరుగుపరుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఇంకా ఎదగాలని ఈ సంస్థ నుండి విద్యార్థులు నోబెల్ బహుమతి పొందే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం చేతుల మీదుగా వివిధ క్రీడలలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ



కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ వేంకటేశ్వర చిత్రార్చన పుస్తకావిష్కరణ

**తిరుపతి, మార్చి 23 (నిఘా న్యూస్):** కళాక్షేత్ర ఆర్టిస్ట్ అసోసియేషన్ ద్వారా చిత్రకళకు సంబంధించిన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగానే శ్రీ వేంకటేశ్వర చిత్రార్చన పుస్తక రూపకల్పన. శ్రీ వేంకటేశ్వర స్వామికి సంబంధించిన అనేక రూపాలతో ఒక పుస్తకాన్ని ముద్రించాలన్న సంకల్పంతో డిసెంబర్ 2022లో జాతీయస్థాయిలో ఒక పిలుపునిచ్చింది కళాక్షేత్ర. ఇచ్చిన పిలుపును అందుకున్న 200 మంది




చిత్రకారులు వారి వారి సృజనతో చిత్రాలు గీసి పంపించారు. ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం, రమణ దీక్షితులు, వాపా, బాపు, రాజారవి వర్మ లాంటి అనేక గొప్ప కళాకారుల చిత్రాలు కూడా ఈ పుస్తకంలో చోటు చేసుకున్నాయి. వాటన్నింటినీ క్రోడీకరించి ఒక పుస్తక రూపకంగా ముద్రించి సిద్ధం చేసింది. శ్రీ కళాక్షేత్ర. పుస్తక ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా వస్తున్న ప్రముఖ సినీ నటులు పద్మశ్రీ డా. బ్రహ్మానందం చేతులమీదుగా శ్రీ వేంకటేశ్వర చిత్రార్చన పుస్తక ఆవిష్కరణ నేడు శిల్ప కళాశాల అలిపిరి లో మధ్యాహ్నం జరుగుతుంది. ఈ పుస్తకంలో ఉన్న ఒరిజినల్ చిత్రాల ప్రదర్శనను అదే వేదికలో డా. ఎం.భాస్కర్ రెడ్డి విద్యాశాఖాధికారి, టిటిడి. ద్వారా ప్రారంభించ బడుతుంది. పుస్తక విశ్లేషకులు డా.డి.కిరణ్ క్రాంత్ చౌదరి ఎస్వీయూ విశ్రాంత ప్రొఫెసర్. ఆర్.ఎం. ఉమామహేశ్వర రావు కథారచయిత, ఈ సభకు అధ్యక్షత వహిస్తారు. ఆత్మీయ అతిథులుగా డా.టి. రవి చీఫ్ పి.ఆర్. ఓ.టిటిడి, కె.వెంకటరెడ్డి ప్రిన్సిపాల్ శిల్పకళాశాల టీటీడీ, డా. కలువగుంట రామమూర్తి చిత్ర రచయిత, ఏ.శ్రీధర్ రెడ్. ఎఫ్. ఎం. పాల్గొంటున్నారు. ఈ సభ నిర్వాహకులు శ్రీ కళాక్షేత్ర సభ్యులు డా.సాగర్, బి.ఆనంద్, ఏ.రామచంద్రయ్య, కె.మహేశ్వర్ మరియు వారి బృందం పాల్గొన్నారు.

# పార్కు స్థలాల్లో నిర్మాణాలకు మున్సిపల్ అనుమతులు

- **పార్కులను రక్షించాలని రోడ్డెక్కిన కాలనీ కాలనీవాసులు**
- **కౌన్సిలర పద్మారావునే బెదిరిస్తున్న రియల్టర్**

**రాజేంద్రనగర్, మార్చి 23 (నిఘా న్యూస్):** మణికొండ మున్సిపల్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఇక్కడ పనిచేసిన అధికారులంతా అవినీతి ఆరోపణలు ఎదుర్కొని బదిలీ అయిన వారే కావడం కోసమెరుపు.మణికొండ మున్సిపల్ లో పనిచేయాలంటే అవినీతి అక్రమాలకు పాల్పడాల్సిందేనా అని నేటిజన్లు మున్సిపల్ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే మున్సిపల్,కమిషనర్, ప్రదీప్ కుమార్,టౌన్ ప్లానింగ్,అధికారి సంతోష్ సింగ్,కలిసి విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాలు పార్కులకు దొడ్డి దారిలో అనుమతులు ఇస్తూ భారీ చేతివాటం ప్రదర్శిస్తున్నారని నెక్నాపూర్ వెంకటేశ్వర కాలనీ ప్రజలు స్థానిక కౌన్సిలర్ పద్మారావు తో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తీవ్ర ఆరోపణలు చేశారు.వెంకటేశ్వర కాలనీ సర్వే నెంబర్ 22/, 23,24,25,26 లో 24 ఎకరాల భూమీ ఉందని,అందులో గ్రామ పంచాయతీ హాయంలో లే,అవుట్,వేసి ఐదు పార్కులకు స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు.అయితే గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్,గా ఏర్పడిన తర్వాత మున్సిపల్ అధికారులు పార్కులను స్వాధీనం చేసుకుని వాటికి పూర్తి రక్షణ కల్పిస్తామని వారు చెప్పారని అన్నారు.పార్కులన్నీ కబ్జాకు గురి కాగా తాజాగా కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన 800 గజాల స్థలం,పార్కు కోసం కేటాయించిన మరో 1588 గజాల స్థలాన్ని మున్సిపల్ పాలక వర్గంతో కుమ్మక్కై,ఎస్.ఎం.డి, సంస్థ బిల్డర్ ఎల్లమంద రెడ్డి దొంగ పత్రాలను సృష్టించి మణికొండ




మున్సిపల్ కార్యాలయంలో భవన నిర్మాణానికి అనుమతుల కోసం పత్రాలను సమర్పించారని కౌన్సిలర్ పద్మారావు అన్నారు.పార్కు స్థలం కమ్యూనిటీ హాలు స్థలం కబ్జాకు గురవతున్న విషయం తన దృష్టికి రావడంతో ఇది పార్కు కమ్యూనిటీ హాలు కోసం కేటాయించిన స్థలం ఇక్కడ నిర్మాణాలు చేపట్టకూడదని అడ్డుకోవడంతో ఎల్లమంద రెడ్డి అనే వ్యక్తి తనను బెదిరించడమే కాకుండా తనకు కోర్టు నుంచి నోటీసులు పంపించి తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పద్మారావు వాపోయారు.దీనికి మణికొండ మున్సిపల్ కమిషనర్,ప్రదీప్ కుమార్,టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్,లే కారణమని దొంగ పత్రాలను సృష్టించిన వారందరికీ ఇష్టానుసారంగా అనుమతులను ఇస్తు భారీ చేతివాటం ప్రదర్శిస్తున్నారని కౌన్సిలర్ పద్మారావు తో పాటు వెంకటేశ్వర కాలనీ వాసులు ఆరోపించారు. మున్సిపల్ అధికారులు అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చట్ట రీత్యా చర్యలు తీసుకోని కబ్జాకు గురవుతున్న కమ్యూనిటీ హాల్ స్థలం అలాగే పార్కు స్థలాన్ని పరిరక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వేసవి కాలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటిని కూడా కల్పించి కాలనీవాసుల దప్పిక తీర్చాలని వారు అధికారులను కోరారు. ఎంతో అంగు ఆర్భాటాలతో తాగునీటి ట్యాంకర్లను నిర్మిస్తున్నామని చెప్పి మున్సిపల్ ప్రాంతంలో అక్కడక్కడ ట్యాంకులను మాత్రం నిర్మించారని కానీ ఇప్పటివరకు మాత్రం ఏ ఒక్కరికి కూడా బిందె నీళ్లు అందించిన దాఖలాలు లేవని గత పాలకులపై కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు పార్కులు కబ్జాపై తాను గతంలో నుండి పోరాడుతున్నానని ఇలా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అడ్డుకోవడంతో తనపై అవినీతి మరక అంటించి గతంలో నన్ను జైలుకు పంపించడం జరిగిందని పద్మారావు వాపోయారు.అవినీతికి పాల్పడుతున్నది పాలకవర్గం అధికారులే నని వారి అవినీతి బాగోతాలను త్వరలోనే పత్రికా ముఖంగా బట్టబయలు చేస్తారని పద్మరావు హెచ్చరించారు.

## చదువుతోనే సమాజంలో గౌరవం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### అల్ఫోర్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**రామడుగు, మార్చి 23 (నిఘా న్యూస్):** చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం పరివర్తన్ 2024 పేరుతో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకొని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ పాఠశాలలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మెరుగుపరుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఇంకా ఎదగాలని ఈ సంస్థ నుండి విద్యార్థులు నోబెల్ బహుమతి పొందే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం చేతుల మీదుగా వివిధ క్రీడలలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తూరులో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**ధర్మపురి, మార్చి 23 (నిఘా న్యూస్):** పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్, పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్థానికులకు, ఉపాధి కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొక్కుల రాంనారాయణ, మాజీ ఎంపీటీసీ భూక్యా రాజేశం, మ్యాకల కుమార్, భూక్యా తిరుపతి నాయక్, భూక్యా రాజేందర్, భూక్యా సంతోష్, మీనుగు స్వామి, సామల మల్లయ్య, సుల్తాన్ తిరుపతి, గోనె రాజయ్య, భూక్యా రాజు నాయక్, మెతుకు కుమార్, ముద్దం రామయ్య, కూనమళ్ళ లచ్చయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వలిగొండ, మార్చి 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామం లో తుమ్మల నర్సయ్య సేవ సమితి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దమేర లక్ష్మమ్మ కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కిసాన్ సేల్ జిల్లా నాయకులు బండారు నర్సింహా రెడ్డి మండల నాయకులు తుమ్మల శ్రీనువాస్. మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య.మత్స్యగిరి గుట్ట మాజీ డైరెక్టర్ కసిరబోయిన లింగయ్య యాదవ్.మండల ఓబీసీ అధక్షుడు చిల్కమర్రి కనకచారి. హైస్కూల్ మాజీ చైర్మన్ జినుకాల మల్లేశం. హైస్కూల్ ప్రైమరి మాజీ చెర్మన్ ఆవుల అంజయ్య తుమ్మల సంతోష్. బండారు మైహిపాల్ రెడ్డి. కోడితల లక్ష్మయ్య కసిర బోయిన నర్సింహా వేముల ఎట్టయ్య పిట్టల సుధాకర్ వెలిమినేటి సంతోష్ బత్తిని వెంకటేష్ కొయ్యగుర మధు మీసాల మత్సగిరి నల్ల రామచంద్రు పోలేపాక మహేష్ ఎర్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం కూటమి అభ్యర్థిగా చిర్రి బాలరాజు



**పోలవరం, మార్చి 23 (నిఘా న్యూస్):** పోలవరం ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి సీట్ల కేటాయింపులో గత కొన్ని నెలలుగా సాగిన ఉత్కంఠతకు తెరపడింది. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నుండి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా చిర్రి బాలరాజును ఎట్టకేలకు ఖరారు చేశారు. శనివారం జనసేన నాయకులు నాగబాబు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. పోలవరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ చిర్రి బాలరాజుకి కేటాయించడం పట్ల జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్, మండల జనసేన, పోలవరం నియోజకవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేసి సిర్రి బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ టిడిపి,జనసేన,బిజెపి పార్టీల నాయకులను,కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానని, పోలవరంలో భారీ మెజార్టీ సాధిస్తానని,పోలవరం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లడానికి కృషి చేస్తానని బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. పోలవరం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి చిర్రి బాలరాజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాజ్యాధికారానికి దూరంగా ఉన్న కులాలు

- రామ్ మనోహర్ లోహియా ఆలోచనలతో ముందుకు వెళ్లొచ్చు
- సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి



**హైదరాబాద్, మార్చి23 (నిఘా న్యూస్):** రామ్ మనోహర్ లోహియా సిద్ధాంతాలు అర్థం చేసుకోవాలని పాశం యాదగిరి అన్నారు. శనివారం రామ్ మనోహర్ లోహియా జయంతి సందర్భంగా హైదరాబాదులో ఆయనతో పాటు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం కాంగ్రెస్ నాయకులు ధర్మారెడ్డి,భరత్ కుమార్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల సమస్య కులాలపై శాస్త్రీయ అవగాహనతో విశాల దృక్పథంతో మాట్లాడిన మహనీయుడు రామ్ మనోహర్ లోహియా అని కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన సోషలిస్ట్ సిద్ధాంతాలను అర్థం చేసుకుంటే అన్ని వర్గాల ప్రజలు సామరస్య భావనతో ముందుకు వెళ్తారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కుల వ్యవస్థపై లోహియాకు సాధికారత ఉందని, ఆయన కుల విధానాలు గురించి చెబుతూ రాజ్యాధికారానికి దూరంగా ఉన్న కులాలు ఏ విధంగా ముందుకు వెళ్లాలో 'ది క్యాస్ట్ ఇన్ ఇండియా' పుస్తకంలో వివరించారని పవన్ అన్నారు. కేవలం కుల వ్యవస్థపైనే కాదు మహిళా సాధికారతతో భారతీయ సమాజ వికాసం గురించి కూడా ఎంతో విపులంగా చెప్పారన్నారు. లోహియా సిద్ధాంతాలు ప్రతిపాదించడమే కాదు వాటిని తన ప్రజా జీవితంలో ఆచరించి చూపారన్నారు. ముఖ్యంగా యువత లోహియా సిద్ధాంతాలు అర్థం చేసుకుంటే కులాల సంక్లిష్టత నుంచి బయట పడవచ్చునని పాశం యాదగిరి వ్యాఖ్యానించారు.

## మావోయిస్టు డిప్యూటీ కమాండర్ లొంగుబాటు




**ఎటపాక, మార్చి 23 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఎదుట శనివారం గుత్తి కోయ తెగకు చెందిన మావోయిస్టు పార్టీ కృష్ణారం ఏరియా కమిటీ ఎల్ఓస్ డిప్యూటీ కమాండర్ అయిన మడవి ఊరలు ఉర అనే మావోయిస్టు లొంగిపోయారు. ప్రశాంతమైన జీవితాన్ని గడపటానికి జనజీవన స్రవంతిలోకి కలవాలని పోలీసులు ఎదుట లొంగిపోయారని వివరించారు. వీరు సాకిలేరు గ్రామం పోటక్ పల్లి పంచాయితీ కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధి సుక్మ జిల్లా చతిస్గడ్ రాష్ట్రం అతను మావోయిస్టు పార్టీలో 18 సంవత్సరాలుగా పని చేశాడని మడవి ఊరలు 2006వ సంవత్సరంలో కుంట పిఎస్ పరిధిలోని ఇంజరం గ్రామంలో కుంట ఏరియా కమిటీకి చెందిన డి విసీఎం, ఆధ్వర్యంలో కుంట యసి సభ్యుల మొత్తం ఇరవై మంది పాల్గొని యల్ఈడి పేలుడు ఘటనలో ఇతను పాల్గొన్నారని ఈ సంఘటనలో ఇరువైపులా ఎవరికి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. సరెండర్ రిహబిలేషన్ పాలసీల ప్రకారం లొంగి పోయిన తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడపటానికి మడవి ఊరాలు ఉరాకు మొత్తం నాలుగు లక్షల రివార్డు వారికి అర్హత ఉన్న ఇతర సౌకర్యాలు అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవి మహేశ్వర రెడ్డి, అడిషనల్ సూపర్డెంట్ అఫ్ పోలీస్ రంపచోడవరం రాహుల్ మీనా, సీఐ రామారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పార్థసారథి, ఎటపాక 141 బెటాలియన్ కు సంబంధించి సిఆర్పిఎఫ్ అధికారులు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ మాథ్స్ పేపర్ లీక్?




**ఖమ్మం, మార్చి 23(నిఘా న్యూస్):** తెలంగాణలో గత సంవత్సరం పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారం మరువక ముందే మరో వ్యవహారం వెలుగు చూసింది. పదో తరగతి పరీక్ష మొదలైన మొదటి 40 నిమిషాల్లోనే క్వశ్చన్ పేపర్ లీక్ కావడం తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తోంది. ఖమ్మం జిల్లాలో శనివారం ఉదయం 10వ తరగతి మాథ్స్ ప్రశ్నా పత్రం 40 నిమిషాల తర్వాత బయటకు వచ్చింది. శనివారం ఉదయం 9.30 గంటలకు పదో తరగతి మాథ్స్ పరీక్ష మొదలుకాగా 40 నిమిషాల వ్యవధిలోనే క్వశ్చన్ పేపర్ వాట్సాప్ లో చక్కర్లు కొట్టినట్టు తెలుస్తుంది. పరీక్ష ప్రారంభమైన తర్వాత క్వశ్చన్ పేపర్ బయటకు వచ్చిందా..! ముందే లీక్ అయ్యిందా లేదా ? అన్న విషయాలు తెలియాల్సి ఉంది.తెలంగాణలో ఎస్ ఎస్సీ బోర్డు శనివారం నిర్వహించిన మాథ్స్ క్వశ్చన్ పేపర్ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో పరీక్ష ప్రారంభమైన 40 నిమిషాలకే బయటకు లీకైనట్టు తెలుస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసింది. మార్చి 18 నాడు నిర్వహించిన తెలుగు పరీక్షలతో పాటుగా, హిందీ, ఇంగ్లీష్ పరీక్ష పేపర్లు కూడా లీకైనట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూసుమంచి మండల కేంద్రంగా స్థాపించబడిన రెండు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఈ లీకులలో ప్రధానమైన పాత్ర పోషించినట్లు తెలుస్తుంది. పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత ఓ విద్యార్థిని క్వశ్చన్ పేపర్ తీసుకొని మూత్రశాల పేరుతో బయటకు రావడంతో బయటనే కాచుకొని ఉన్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం క్వశ్చన్ పేపర్ ఫొటో తీసుకొని వాట్సాప్ లో ఇతర ప్రైవేట్ వ్యక్తులకు పంపించారు. పరీక్ష కేంద్రం వెనుక వైపు, ఓ చోట ఆన్సర్లు తయారుచేసి వెనుక పంట పొలాల నుంచి చిట్టీలను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలుస్తుంది. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ నడుస్తున్నా 30 మందికి పైగా ప్రైవేట్ స్కూల్ బోధన సిబ్బంది కేంద్రం వద్ద కాచుకొని ఉంటున్నట్లు సమాచారం. పదో తరగతి మాథ్స్ క్వశ్చన్ పేపర్ లీకేజీ వెనక పెద్ద మొత్తంలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల ద్వారా పరీక్ష సెంటర్లో పని చేసే సిబ్బందికి నగదు చేతులు మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### బరితెగిస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం

కూసుమంచి మండల కేంద్రంలో నడుస్తున్న కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఎలాగైనా పదో తరగతిలో పాస్ పర్సంటేజ్‌ని పెంచుకోవడం కొరకు ఈ లీకులకు తెరలేపినట్టు తెలుస్తుంది. మ్యాథ్స్ పరీక్ష క్వశ్చన్ పేపర్ లీక్ చేసిన ప్రైవేట్ వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

# సికింద్రాబాద్ బరిలో బలమైన పోటీ

- మూడు పార్టీల నుంచి ఉద్దండులైన అభ్యర్థులు
- గెలుపు ఓటములపై సర్వత్రా ఉత్కంఠ



**హైదరాబాద్, మార్చి 23(నిఘా న్యూస్):** రానున్న లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి హేమాహేమీలు పోటీ చేస్తుండడంతో ద్విముఖ పోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో నియోజకవర్గ నుండి బిజెపి తరపున సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి(రెడ్డి), కాంగ్రెస్ నుండి మాజీమంత్రి దానం నాగేందర్(మున్నూరు కాపు), బిఆర్ఎస్ నుండి మాజీ ఉపసభాపతి తీగుళ్ల పద్మారావు గౌడ్( గౌడ్)లు పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నుంచి ఒక కేంద్రమంత్రి, ఇద్దరు ఎమ్మెల్యేలు పోటీలో ఉండడంతో ఈ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. ఈ ముగ్గురికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడం తో గెలుపు ఓటములను అంచనా వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పార్లమెంట్ స్థానంలోని అంబర్ పేట, ముషీరాబాద్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్ నగర్, నాంపల్లి, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మూడు ప్రధాన పార్టీలకు బలమైన పార్టీ క్యాడర్ ఉంది. నియోజకవర్గాల్లో మూడు పార్టీలు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతుంటాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాంపల్లిలో ఎంఐఎం, సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, సనత్ నగర్, అంబర్ పేటలో బిఆర్ఎస్ పార్టీలు విజయం సాధించాయి. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో గత ఫలితాలు ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాల్సింది. గతంలో ఈ పార్లమెంట్ స్థానం నుంచి రెండు పర్యాయాలు కాంగ్రెస్, రెండు పర్యాయాలు బిజెపి విజయ డంకా మోగించింది. అయితే ఈ ఎన్నికల్లో బిజెపి కేంద్ర పథకాలను, కాంగ్రెస్ రాష్ట్ర పథకాలను, బిఆర్ఎస్ తమ ప్రభుత్వ హాయంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్ల ముందుకు వెళుతున్నాయి. ఈ సారి లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు ఈ పార్టీని ఆశీర్వదిస్తారో వేచి చూడాలి.

## నాగార్జున సాగర్‌ను సందర్శించిన కేఆర్ఎంబి



**నాగార్జున సాగర్, మార్చి 23 (నిఘా న్యూస్):** నాగార్జునసాగర్ డ్యాంను కెఆర్ఎంబి బృందం సభ్యులు శనివారం ఎడమ కాలువ హీడ్ రెగ్యులేటర్ గేట్లు, అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. కేఆర్ఎంబి సభ్యులు ఆర్.యన్.శంకుహ ఈ.ఈ. శివ శంకరయ్య, వై.రఘునాథరావు సాగర్ డ్యాం పరిసరాలను పరిశీలించారు. నాగార్జునసాగర్ డ్యాం కెఆర్ఎంబి పరిధిలో ఉన్న నేపథ్యంలో డ్యాం భద్రత, నీటి వినియోగంపై అధ్యయనం చేశారు. అనంతరం ఎన్ఎస్పి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాగేశ్వరరావు, ఈ.ఈ. మల్లికార్జున రావు, డి.ఈ.శ్రీనివాస్, జేఈ.కృష్ణయ్య పాల్గొన్నారు.



మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ డివిజన్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
– మల్కాజ్గిరి, మార్చి 23 (నిఘా న్యూస్):

## ఏకగ్రీవంగా హయత్ నగర్ కోర్టు ఎన్నికలు

**నూతన అధ్యక్షులుగా ఎన్నికైన న్యాయవాది బి. బిక్షపతి**




**హయత్ నగర్, మార్చ్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలకు తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ 28వ తేదీని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో హయత్ నగర్‌లో ఘనంగా ఎన్నికలకు సిద్ధమైన హయత్ నగర్ బార్ సోసియేషన్. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన అడ్వొకేట్ మాట్లాడుతూ హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయన్నారు. ఈ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన ఏ అభ్యర్థి తమ నామినేషన్ ఉపసంహరించుకోక పోవడంతో పాటు ఒకే పానల్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎన్నికైన నూతన బార్ అసోసియేషన్ కార్య వర్గానికి ధాన్యవాదాలు తెలిపిన న్యాయవాది రిటర్నింగ్ అధికారి మోడెం ప్రభాకర్. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన న్యాయవాది బి. బిక్షపతి ఉపాధ్యక్షులుగా ఏ రవి కార్యదర్శిగా నందుటి సంతోష్ కుమార్ కోశాధికారిగా తొర్పునూరి ఈశ్వర్ మహిళ కార్యవర్గ సభ్యురాలు టీ. సరిత ఉపకార్యదర్శి బండి నరేష్ గ్రంథాలయ కార్యదర్శి ఎం సతీష్ స్పోర్ట్స్ కాల్చురల్ సెక్రెటరీ ఎం శివకుమార్ కార్యనిర్వాహక సభ్యులు యెస్ జయసుధాదేవి ఏ నాగిరెడ్డి అద్దంకి మాధురి ఎర్రంబెల్లి మహేందర్ రెడ్డి ఎస్ రాజేష్ పోట్లపల్లి యాదయ్య విడెం సాయికృష్ణ ఎన్నికైన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టుల న్యాయవాదులు కార్యాలయ సిభంది.

## అత్తా కోడళ్ళకు... వ్యతిరేకంగా గాంధీభవన్ లో నిరసన



**దేవరుప్పుల, మార్చి 23 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉండి కార్యకర్తలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ నిరంతరం మండలంలో కాంగ్రెస్ పార్టీనీ ముందుకు నడిపించి,యూత్ కు పెద్ద పీటవేసిన నాయకుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను అకారణంగా పదవినుంచి తొలగించి ప్రస్తుతం జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షునిగా ఉన్న నల్ల శ్రీరామ్ ను దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా నియమించిన సంగతి అందరికి తెలిసిందే. అందులో భాగంగానే నేడు దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తా నుండి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని 32 గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ నాయకులు, యువజన నాయకులు సుమారు 50 వాహనాలలో వందలమంది హైద్రాబాద్ లోని గాంధీభవన్ కు బయలుదేరారు.

# దుబ్బాకలో చెల్లని రూపాయి రఘునందన్ రావు



- రఘునందన్ రావు అవివేకంతో మాట్లాడటం తగదు
- ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడి నుంచయినా పోటీ చేయొచ్చు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి, మార్చ్ 23(నిఘా న్యూస్):** మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిపై మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు చేసిన విమర్శలు అర్థ రహితమన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దుబ్బాకలో చెల్లని రూపాయి బిజెపి రఘునందన్ రావు, మెదక్ ఎంపీగా ఎట్లా చెల్లుతారన్నారు. వెంకట్రాంరెడ్డి కరీంనగర్ వాసి అనడాన్ని తప్పు బట్టారు. అధికారం కోసం తప్పుడు ప్రచారం చేస్తూన్నారని అన్నారు. మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి పక్కా లోకలన్నారు.గతంలో ఉమ్మడి జిల్లాలో డ్వామ పిడిగా, జాయింట్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. రఘునందన్ ఎలాంటి రాజకీయ అనుభవం లేదన్నారు. రెండు మూడు ముచ్చట్లు టివి డిబేట్ లల్లో మాట్లాడగానే ప్రజలు అధికారం ఇవ్వరని అన్నారు.

బిఆర్ఎస్ ఎంపి వెంకట్ రెడ్డి ప్రజల్లో ఉన్నారన్నారు.బిజెపి హైదరాబాద్ బంగారు లక్ష్మణ్ సతీమణి రాజస్థాన్ పోటీ చేశారన్నారు. మోడీ గుజరాత్ ను వీడి వారణాసిలో పోటీ చేసిన విషయాన్ని మర్చిపోయారన్నారు. ఈటల రాజేందర్ కరీంనగర్ వీడి మల్కాజ్ గిరి నుంచి పోటీ చేస్థున్నారని తెలిపారు. అవగాహన లేనిమాటలు మానుకోవాలన్నారు. బీజేపీ పార్టీ లోని 15 ఎంపీ సీట్లలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ తప్ప మిగతా వారు అందరూ బయట నుంచి వచ్చిన వారేనన్నారు. వెంకట్రాంరెడ్డికి 2002 నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధం ఉందన్నారు. ఎలక్షన్ అంటే కలెక్షన్ ఏజెంట్ మాట్లాడటం మానుకోవలన్నారు. కలెక్షన్ కోసం ఎలక్షన్ లోకి రాలేదు. గత రెండు సంవత్సరాల నుంచి జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. జిల్లాలో చేసిన ఉద్యోగం చేస్తూ ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న వ్యక్తి వెంకట్ రెడ్డి అని తెలిపారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేశారన్నారు.రాష్ట్రానికి కేంద్రం చేసిన అభివృద్ధి చూపి కేంద్రం నుంచి ఏం తీసుకొస్తారో చెప్పి ఓట్లు అడగాలన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని బిజెపి యువతను మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ పై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. నూటికి నూరు శాతం మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ దే గెలుపు అన్నారు. కార్యక్రమంలో కసాల బుచ్చిరెడ్డి నరహరి రెడ్డి, చక్రపాణి జీవి శ్రీనివాస్ చేర్యాల ప్రభాకర్, శ్రావణ్ రెడ్డి, శ్రీకాంత్ సాయి గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

# శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు

- ఈ నెల 25నుండి 27వరకు నిర్వహణ
- తెలంగాణ రాష్ట్రంలో ఇదే తొలిసారి
- శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానందగిరి స్వాములు



**బాలాపూర్, మార్చ్23 (నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, మలయాళ స్వామి భక్త బృందం సంయుక్తాధ్వర్యంలో బాలాపూర్‌లో జరుగనున్న 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలను ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతులు శ్రీశ్రీ పరిపూర్ణనందగిరి స్వాములవారు పిలుపునిచ్చారు. బాలాపూర్ లో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభలలో దేశంలోని వివిధ ప్రాంతాలనుండి సుమారు వంద మంది పీఠాధిపతులు, మఠాధిపతులు, స్వామీజీలు, మాతాజీలు ఒకే వేదికపై పాల్గొని తమతమ అమూల్యమైన ప్రవచనాలు అందిస్తారని భక్తులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ జన్మను సార్థకం చేసుకోవాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఈ సభలు మొదటి సారిగా నిర్వహిస్తున్నారని, ఈ సభకు అన్ని ఏర్పాట్లు హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ చేస్తుందని అన్నారు, సభలు నిర్వహించడానికి కన్వేశన్ హాల్‌ను ఉచితంగా ఇస్తున్న సూరిశెట్టి శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ మూడు రోజులలో ప్రవచనాలు, శివపార్వతుల కళ్యాణం, సీతారాముల కల్యాణం జరుగుతుందని, యజ్ఞాలు జరుగుతున్నాయని అన్నారు. భగవంతుని ఆశయాలు తెలుసుకొని మానవజన్మను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో యజ్ఞ పర్యవేక్షకులు మురుకుంట్ల రాజేశ్వర రావు, ఛైర్మెన్ రెడ్డిషెట్టి చంద్రశేఖర్ రావు, కన్వీనర్ కాశెట్టి పాండు గుప్తా, మీడియా కమిటీ ఛైర్మెన్ దొరేటే ఆనంద్ గుప్తా, కో ఆర్డినేటర్ వెంకటేష్ మేరు కార్యనిర్వాహక సభ్యులు కటకం శివకుమార్, లింగా ప్రకాష్ గుప్తా, కొక్కళ్ళ సత్యం గుప్తా, చింతల్ ఘాట్ శ్రీరామ్ గుప్తా, పసునూరి పురుషోత్తం చారి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి హాస్టళ్లలో హ్యూమన్ రైట్స్ తనిఖీలు



**మేడ్చల్, మార్చి 23 (నిఘా న్యూస్):** గత కొన్ని రోజుల క్రితం మాజీ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ నియోకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన మైసమ్మగూడ పరిధిలో ఉన్న కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో గతంలో పురుగులు వస్తున్న విషయంపై సోషల్ మీడియాతో పాటు పలు మీడియా ఛానెళ్లలో వచ్చిన వార్తలను దృష్టిలో ఉంచుకొని సమైఖ్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కమిటీ, మేడ్చల్ జిల్లా కమిటీ అధ్వర్యంలో శనివారం సదరు హాస్టల్లో కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సంస్థ జాతీయ చైర్మన్ సాయి కుమార్ గౌడ్, జాతీయ ఈసీ సభ్యుడు వినయ్ కుమార్ గౌడ్, జాతీయ కార్యదర్శి వీరేశం, మేడ్చల్ జిల్లా చైర్మన్ శివ చరణ్ సింగ్(అడ్వకేట్), జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com